# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్






ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 293, | పేజీలు -12 | శుక్రవారం - 29 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## చైనా పర్యటనకు ప్రధాని మోదీ.. జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం




ఏడేళ్ల తర్వాత తొలిసారిగా
చైనాకు ప్రధాని నరేంద్ర మోదీ
గల్వాన్ లోయ ఘర్షణల
అనంతరం ఇదే మొదటి పర్యటన
ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో
ప్రత్యేక భేటీ

## టెక్స్‌టైల్ రంగానికి కేంద్రం ఊరట

పత్తి దిగుమతులపై సుంకం మినహాయింపు పొడిగింపు




ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు
కొనసాగనున్న రద్దు
11 శాతం దిగుమతి సుంకం
నుంచి పరిశ్రమకు ఉపశమనం
తయారీదారులతో పాటు

## హిమాచల్‌లో జల ప్రళయం.. 300 దాటిన మృతుల సంఖ్య




హిమాచల్ ప్రదేశ్‌లో
వరుణుడి బీభత్సం
ఈ సీజన్‌లో ఇప్పటివరకు
310కి చేరిన మృతుల
సంఖ్య

## రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి

- మోదీ కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు
- బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'
- బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్లు తొలగించారని రాహుల్ ఆరోపణ
- బాధితుల్లో ఎక్కువగా బడుగు బలహీన వర్గాలవారేనని ఆరోపణ
- ఓట్ల దొంగతనంపై మరిన్ని ఆధారాలు బయటపెడతానన్న రాహుల్



ఢిల్లీ: ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన మిగతా..2లో

# కూలిన ప్రాజెక్టుకు.. నిలబడిన ప్రాజెక్టుకు తేడా ఉంది

## స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్ట్ శ్రీపాద ఎల్లంపల్లి

- ★ నిపుణులు కట్టిన ప్రాజెక్ట్ కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడింది
- ★ అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు
- ★ మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దాం



పెద్దపల్లి: గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన మిగతా..2లో

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (గురువారం) ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం బృందం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి పెద్దపల్లి జిల్లాకు చేరుకున్నారు. గోలివాడ పంప్ హౌజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి బృందం పరిశీలించారు. ఏరియల్ వ్యూ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ సీఎస్, డీజీపీ జితేంద్ర, తదితరులు ఉన్నారు. ముందుగా ఎల్లంపల్లిలో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్ జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.






## ఈ సమయంలో ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తారా? రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు సీఎం తీరు
- భారీ వర్షాలతో కామారెడ్డి పట్టణానికి పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు
- ప్రజలు కష్టాల్లో ఉంటే ఒలింపిక్స్, మూసీ సుందరీకరణపై సమావేశాలా అని ప్రశ్న
- మరో నాలుగు రోజులు వర్ష సూచన ఉన్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపణ



## కేటీఆర్, బండి సంజయ్ ఆప్యాయ పలకరింపు

- పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉండే ఈ రాజకీయ ప్రత్యర్థులు.. ఎదురుపడితే ఎలా ఉంటుందో అన్న ఉత్కంఠకు తెర
- తిరుగు ప్రయాణంలో కేటీఆర్‌కు బండి సంజయ్ ఎదురు
- ఈ హఠాత్ పరిణామం అక్కడ ఉన్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది
- ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి
- రాజకీయాలకు అతీతంగా వెల్లివిరిసిన మానవత్వం అంటూ కామెంట్లు

## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి: హరీశ్ రావు ఆగ్రహం

వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్




రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఫైర్
ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మెదక్‌లో ఇద్దరు చనిపోయారని ఆరోపణ




## తెలంగాణలో వరద బీభత్సం.. రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

- తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు
- సహాయక చర్యల కోసం రంగంలోకి భారత సైన్యం
- కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో చిక్కుకున్న 30 మంది
- బాధితుల రక్షణకు వాయుసేన హెలికాప్టర్ ఏర్పాటు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాజ్‌నాథ్ సింగ్ ఆదేశాలు

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

## ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలి

ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి

ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు



అమరావతి: ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

## తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ

నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్




- ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన
- ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

- సంక్షేమ పాలనలో టీడీపీది చెరగని ముద్ర
- అబద్ధాలను తిప్పికొట్టండి.. అర్హులకు అండగా నిలవండి
- పెన్షన్లు తెచ్చింది మనమే... పెంచింది మనమే... వాళ్లకు మాట్లాడే అర్హతే లేదు
- తెలుగు ప్రజలకు సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీనేనన్న చంద్రబాబు
- దివ్యాంగుల పింఛనును రూ. 500 నుంచి రూ. 6000కు పెంచింది తామేనని స్పష్టీకరణ
- మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం
- మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ మనల్ని విమర్శిస్తోందన్న ముఖ్యమంత్రి




అమరావతి: తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీయేనని, పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టింది, దాన్ని దశలవారీగా పెంచుతూ వస్తున్నది కూడా తమ ప్రభుత్వాలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పింఛన్ల విషయంలో విమర్శలు చేస్తున్న వైసీపీకి కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ తమను విమర్శిస్తోందని మండిపడ్డారు. మంత్రులు, మిగతా..2లో

## ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద ప్రవాహం .. మూడు లక్షలకుపైగా క్యూసెక్కులు సముద్రంలోకి




ప్రకాశం బ్యారేజికి ఇన్ ఫ్లో 3.13 లక్షల క్యూసెక్కుల వరద నీరు

69 గేట్లను పూర్తిగా ఎత్తి మొత్తం వరద నీరు దిగువకు విడుదల

## హెలికాప్టర్ పంపలేదు..
## ప్రాణాలు పోయాయి: హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు. మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. "రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి బంధువులు జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు" అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఒక మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.

## తెలంగాణలో వరద బీభత్సం..
## రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

హైదరాబాద్: తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వరదలకు దారితీశాయి. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరద నీటిలో సుమారు 30 మంది చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. బండి సంజయ్ నేరుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని అధికారులకు తక్షణ ఆదేశాలు అందాయి. ఫలితంగా, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన హెలికాప్టర్ సిద్ధమైంది. మరోవైపు, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో వరద పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఆర్మీకి చెందిన ప్రత్యేక బృందాలు (ఫ్లడ్ రిలీఫ్ కాలమ్స్) రంగంలోకి దిగి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నాయని సదరన్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్మీ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్‌లు దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరిస్తూ, అడ్డంకులను తొలగిస్తున్నాయి. వైద్య బృందాలు బాధితులకు తక్షణ సేవలు అందిస్తున్నాయి. ప్రత్యేక బోట్లు, ఇతర పరికరాలతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సహాయక సామగ్రిని అందజేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టులోకి ప్రమాదకర స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో అధికారులు 18 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## తెలంగాణలోని ఆ జిల్లాల్లో
## అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల
## ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని, ఇది ఓట్ల దొంగతనం కిందకే వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోనూ ఇదే విధంగా చేశారు. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. కానీ, బిహార్ ప్రజలు తమ ఓట్లను దొంగిలించడానికి అంగీకరించరు" అని హెచ్చరించారు. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందినవేనని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి రాబోయే రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని రాహుల్ స్పష్టం చేశారు. కొంతమంది పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చేందుకే బీజేపీ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా దొంగిలించిన ఓట్లతోనే ఏర్పడిందని, ప్రధాని సైతం ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ స్థానిక సీతాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17న ప్రారంభమైన 'ఓటర్ అధికార్ యాత్ర' 16 రోజుల పాటు 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది.

## ఉల్లి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్

అమరావతి: ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..'ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లలో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేవరకూ కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్.. ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు,అవకతవకలు జరిగితే కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డా.దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇంఛార్జ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

## కూలిన ప్రాజెక్టుకు..
## నిలబడిన ప్రాజెక్టుకు తేడా ఉంది

మొదటి పేజి తరువాయి

స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం" అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు.

## కుండపోత వర్షం..
## కామారెడ్డి, మెదక్ జిల్లాలు అతలాకుతలం



కామారెడ్డి, మెదక్ జిల్లా: అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురిసింది. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్‌నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వడ్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ పరిధిలో నేటి పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ..
## జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

ఢిల్లీ: భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది. జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

## హిమాచల్‌లో జల ప్రళయం..
## 300 దాటిన మృతుల సంఖ్య

హిమాచల్ ప్రదేశ్: హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు సృష్టిస్తున్న విలయం అంతా ఇంతా కాదు. కుంభవృష్టి, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో రాష్ట్రం అతలాకుతలమవుతోంది. ఈ ఏడాది జూన్ 20న వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆగస్టు 27 నాటికి మృతుల సంఖ్య 310కి చేరింది. వీరిలో 158 మంది నేరుగా వర్ష సంబంధిత ప్రమాదాలైన కొండచరియలు విరిగిపడటం, ఇళ్లు కూలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం, విద్యుత్ షాక్ వంటి కారణాలతో మరణించారు. మరో 152 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ ప్రకృతి విపత్తులో సుమారు 369 మంది గాయపడగా, మరో 38 మంది ఆచూకీ గల్లంతైంది. ఈ వర్షాల కారణంగా మండి జిల్లా అత్యంత తీవ్రంగా నష్టపోయింది. ఒక్క మండి జిల్లాలోనే 51 మరణాలు సంభవించగా, కాంగ్రాలో 49, చంబాలో 36, సిమ్లాలో 28 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం కూడా భారీ స్థాయిలోనే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నష్టం విలువ మొత్తం రూ.2,62,336.38 లక్షలు దాటినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. బుధవారం సాయంత్రం నాటికి రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులతో సహా 582 రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా కులు, మండి, కాంగ్రా, సిమ్లా జిల్లాలపై ప్రభావం ఎక్కువగా ఉంది. కేవలం కులు జిల్లాలోనే ఎన్‌హెచ్-03, ఎన్‌హెచ్-305 మార్గాలను అధికారులు మూసివేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,155 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 346 తాగునీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఈ సమయంలో ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తారా?
## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలు భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ముఖ్యమంత్రి మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. రోమ్ నగరం అగ్నికి ఆహుతవుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించిన చందంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణానికి రోడ్డు మార్గాలన్నీ మూసుకుపోయి, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇటువంటి కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, ఇతర అంశాలపై దృష్టి పెట్టడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదని కేటీఆర్ ఆరోపించారు. క్లిష్ట సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం విస్మరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ నిర్వహణ, మూసీ నది సుందరీకరణ వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్, బండి సంజయ్ ఆప్యాయ పలకరింపు



సిరిసిల్ల: తెలంగాణ రాజకీయాల్లో నేతల మధ్య మాటల తూటాలు పేలడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య మాటల యుద్ధం అనునిత్యం కొనసాగుతూనే ఉంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించడం, రాజకీయ వేదికలపై ఘాటు విమర్శలు చేసుకోవడం సర్వ సాధారణం. అలా పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉండే ఈ రాజకీయ ప్రత్యర్థులు.. ఎదురుపడితే ఎలా ఉంటుందో అన్న ఉత్కంఠకు తెరపడింది. గురువారం, తెలంగాణలోని సిరిసిల్ల జిల్లాలో వరద బీభత్సం నేపథ్యంలో కేటీఆర్ వరద బాధితులను పరామర్శించి తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా వరద ప్రాంతాలను సందర్శించేందుకు అక్కడికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో కేటీఆర్‌కు బండి సంజయ్ ఎదురుపడ్డారు. వీరిద్దరూ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ హఠాత్ పరిణామం అక్కడ ఉన్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు రాజకీయాలకు అతీతంగా వెల్లివిరిసిన మానవత్వం అంటూ కామెంట్లు కురిపిస్తున్నారు. విపత్తు సమయంలో నాయకుల మధ్య ఏర్పడిన ఈ సానుకూల పరిణామం, ప్రజల్లో మంచి సందేశాన్ని పంపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద ప్రవాహం ..
## మూడు లక్షలకుపైగా క్యూసెక్కులు సముద్రంలోకి

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీని ఫలితంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇరు తెలుగు రాష్ట్రాల్లోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వరద నీటితో కృష్ణా, గోదావరి నదులు ఉరకలెత్తుతూ సముద్రంలో కలుస్తున్నాయి. వారం రోజుల క్రితం ధవళేశ్వరం నుంచి పది లక్షల క్యూసెక్కులకు పైగా గోదావరి వరద నీరు, ప్రకాశం బ్యారేజీ నుంచి సుమారు 5 లక్షల క్యూసెక్కులకు పైగా కృష్ణానది వరద నీరు సముద్రంలో కలిసింది. ఆ తర్వాత కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రభావం తగ్గింది. అయితే, మళ్లీ రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ క్రమంలో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం బ్యారేజీలోకి 3,13,354 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో 69 గేట్లను పూర్తిగా ఎత్తి అంతే మొత్తం నీటిని కృష్ణా నదిలోకి దిగువ దిశగా విడుదల చేస్తున్నారు.

పులిచింతల నుండి వరద ఉధృతి

ఎగువ ప్రాంతమైన పులిచింతల ప్రాజెక్టు నుంచి కూడా వరద ప్రవాహం భారీగా వచ్చి చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతానికి పులిచింతలకు ఇన్ ఫ్లో 3,48,727 క్యూసెక్కులు ఉండగా, అధికారులు 3,73,816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మరో రెండు మూడు గంటల్లో ప్రకాశం బ్యారేజీ వద్ద "మొదటి ప్రమాద హెచ్చరిక" జారీ చేసే అవకాశం ఉంది.

నదీ పరీవాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు

వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కృష్ణా నది పరీవాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. నదీ పరీవాహక ప్రాంత పొలాల్లోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేయడంతో పాటు, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు.

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ తమను విమర్శిస్తోందని మండిపడ్డారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పునరుద్ఘాటించారు.

సంక్షేమ పాలనలో టీడీపీది చెరగని ముద్ర

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "సామాజిక భద్రతా పింఛన్లను రూ. 30 నుంచి ప్రారంభించి, నేడు రూ. 4000కు పెంచిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. కేవలం వృద్ధాప్య పింఛన్లనే తీసుకుంటే, మేం పెంచిన మొత్తమే రూ. 2875 ఉంటుంది. దివ్యాంగుల విషయంలో గత ప్రభుత్వం రూపాయి కూడా పెంచలేదు. వారి పింఛనును రూ. 500 నుంచి ఏకంగా రూ. 6000కు పెంచింది మా ప్రభుత్వమే. అలాగే డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు, మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ. 15 వేల వరకు ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నాం. దీనికోసం ఏటా సుమారు రూ. 35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని వివరించారు. ప్రజలకు ఇంత మేలు చేస్తున్నప్పుడు, ఈ వాస్తవాలను ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

అబద్ధాలను తిప్పికొట్టండి.. అర్హులకు అండగా నిలవండి

వైసీపీ కేవలం అబద్ధాల పునాదులపైనే రాజకీయం చేస్తుందని,



వారు చేసిన తప్పులను ఇతరులపైకి నెట్టడంలో దిట్టలని చంద్రబాబు విమర్శించారు. "గత ప్రభుత్వ హయాంలో ఎంతోమంది అనర్హులకు పింఛన్లు ఇచ్చారు. దీనివల్ల నిజమైన అర్హులకు నష్టం జరుగుతోంది. అందుకే ఇప్పుడు అనర్హులను తొలగించి, ప్రతి అర్హుడికీ న్యాయం చేయాలని సంకల్పించాం. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగం ఏమైనా పొరపాట్లు చేస్తే, వాటిని గుర్తించి సరిదిద్దే బాధ్యతను పార్టీ యంత్రాంగం తీసుకోవాలి. ప్రభుత్వపరంగా నేను విధానాలు అమలు చేస్తాను, పార్టీ అధినేతగా మీ నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని లోపాలను సరిదిద్దుతాను. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్నవారికి కూడా నోటీసులతో సంబంధం లేకుండా పింఛన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ఏ ఒక్క అర్హుడూ నష్టపోకూడదన్నదే మా లక్ష్యం" అని ఆయన భరోసా ఇచ్చారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను ప్రతి ఇంటికీ చేరవేసినట్లే, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. "చెప్పిన మాట ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించాం. ఎంతమంది పిల్లలున్నా ప్రతి తల్లికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ పథకాలను పునరుద్ధరించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట విరామ భృతిని రూ. 20 వేలకు పెంచాం. వీటన్నింటినీ ప్రజలకు వివరించాలి. సెప్టెంబర్ 6న అనంతపురంలో 'సూపర్-6 సూపర్ హిట్' పేరుతో భారీ సభ నిర్వహిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు. గతంలో గొడవలు, దాడులతో ఉన్న వాతావరణాన్ని మార్చి, ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించామని అన్నారు.

శాశ్వత రాజకీయాలే లక్ష్యం.. పార్టీ నిర్మాణంపై దృష్టి

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించిన కార్యకర్తలను, నేతలను చంద్రబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏ ఎన్నిక వచ్చినా కూటమే గెలవాలని ఆకాంక్షించారు. ప్రత్యర్థులు చిన్న తప్పును కూడా భూతద్దంలో చూపి దెబ్బతీయాలని చూస్తారని, అందుకే అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. త్వరలోనే జిల్లా కమిటీలను ప్రకటించి, రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. "కొందరు తాత్కాలిక రాజకీయాలు చేసి ఇబ్బందులు పడతారు. మనం ప్రజల కోసం శాశ్వత రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజల గుండెల్లో నిలిచిపోగలం. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో పెద్దపీట వేస్తాం" అని ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
జనరల్ న్యూస్
శుక్రవారం - 29 - ఆగష్టు- 2025

## ఉద్యోగ దంపతుల కలయికకు సహకరించాలి

### -మిగిలిన 300 కుటుంబాల సిఎం, విద్యా మంత్రికి

### -సబ్ కమిటీ మంత్రులకు ఉద్యోగ దంపతులు వినతి



. హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాయడంలో జీవో 317 అమలులో భాగంగా ఏర్పడిన సబ్ కమిటీ సభ్యులు మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం స్పౌజ్ బదిలీలను చేపట్టినప్పటికీ, కొన్ని విభాగాలలో ఇంకా అనేక మంది ఉపాధ్యాయులు బదిలీలకు నోచుకోలేక ఇబ్బందులు పడుచూన్నారు.జీవో ఆర్టీ నెంబర్ 2, 3 తేదీ 18.1.2025, జీవో ఆర్టీ నెంబర్ 66 తేదీ18.3.2025, జీవో ఆర్టీ నెంబర్ 75 తేదీ 11.4.2025 ప్రకారం స్పౌజ్ బదిలీలు చేపట్టబడ్డాయి.అయితే "స్కూల్ అసిస్టెంట్ (తెలుగు, హిందీ, పి.ఇ.టి)" లకు స్పౌజ్ బదిలీ అవకాశం కల్పించలేదు. అలాగే కొన్ని సబ్జెక్టులలో అంతర్ జిల్లా సెంట్రల్ స్పౌజ్ బదిలీలు కూడా జరగలేదు. ఫలితంగా బదిలీలు జరగని వారిలో 95 శాతం మంది మహిళా ఉపాధ్యాయులే మిగిలారు. వీరిలో చాలా మంది గత 3 సంవత్సరాలుగా ప్రతిరోజూ "200%-%300 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ ఉద్యోగ బాధ్యతలు, కుటుంబబాధ్యత లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొంత మంది తమ కుటుంబా లకు దూరంగా ఇతర జిల్లాలలో నివసిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు.



గత ప్రభుత్వం వినతుల ఆధారంగా 615 మందిని బదిలీ చేసింది. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం 860 మంది ఉద్యోగ దంపతులను కలిపినందుకు ఉపాధ్యాయు లు కృతజ్ఞతలు తెలిపారు.అయితే ఇంకా సుమారు 300 మంది ఉద్యోగ దంపతులు మాత్రమే మిగిలి ఉన్నారు. వీరికి కూడా బదిలీ అవకాశం కల్పిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని ఉద్యోగ దంపతులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఎన్నికల వాగ్దానం ప్రకారం, ఇతర ఉపాధ్యాయులకు ఇచ్చిన వెసులుబాటు మాకు కూడా కల్పించాలి. భార్యాభర్తలు ఒకే జిల్లాలో పనిచేసేలా చర్యలు తీసుకుంటే మా కుటుంబాల లో సంతోషం నిండుతుంది అని ఉద్యోగ దంపతుల తరపున పి.త్రివేణి ఫోన్: 7095091541) విజ్ఞప్తి చేశారు.

## ఆర్ సి పురం ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

### -తెలిపిన కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రపురం పట్టణంలో వినాయకచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రామచంద్రారెడ్డి నగర్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండుగ వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో స్థానిక భక్తులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఆదిపూజ్యుడైన విఘ్నహర్త గణపతికి మా కుటుంబంతో కలిసి విశేష అభివందనం అర్పిస్తున్నాం. పార్వతీనందనుడైన గణపతి ప్రతి ఇంటిని సంతోషం, ఐశ్వర్యంతో నింపాలని కోరుకుంటున్నాను. ముల్లోకాలను ఏలే మూషికవాహనుడిని మనసారా ప్రార్థిస్తున్నాను. విఘ్నాలను తొలగించే వినాయకుడికి మనస్ఫూర్తిగా నీరాజనం అర్పిస్తున్నాం అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతుల తో ఉండాలని, రైతులు పండించే పంటలు బాగా పండాలని, ఈ ఏడాది ఎండల ఎద్దడి లేకుండా వర్షాలు సకాలంలో కురవాలని భగవంతుణ్ణి కోరుకుంటు న్నానని ఆకాంక్షించారు.రామచంద్రపురం పట్టణ ప్రజలకు గణనాథుడి ఆశీస్సులు లభించి, ప్రతి కుటుంబం సంతోషం, ఆరోగ్యం, సంపదతో వర్ధిల్లాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -బాలగౌని సాయిచరణ్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెల్లాపూర్ మున్సిపల్ ప్రజలకు, రైతులు, పొలాల్లోకి వెళ్తే విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలి, డ్రైవర్లు, పరిమిత వేగంతో వాహనాలు నడపాలి, ప్రజలు, అత్యవసరమైతే తప్ప బయటకి రాకండి, దూరప్రయాణాలు వాయిదా వేసుకోండి, అత్యవసర సహాయం కోసం డయల్ 100 కాల్ చేయండి అని అన్నారు. ఈ సందర్భంగా సాయి చరణ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది. రాబోవు రోజులలో భారీ వర్షాల ఉన్నందున, చిన్న జాగ్రత్తల తోనే పెద్ద ప్రమాదాలను నివారించ వచ్చు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గురువారం నాడు కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు., అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు..కాసానగోడు



గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి., మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 14.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కంప్యూటర్ గది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కంభంపాటి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న నాగ్‌పూర్ హైవే

### -ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు అమలులోకి

### -సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్



శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (తరణం ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో భారీ వర్షాల కారణంగా ఎన్.హెచ్.44 (నాగ్‌పూర్ హైవే) లో కమారెడ్డి, డిచ్‌పల్లి, ఆర్మూర్ మధ్య రహదారి దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో వాహనదారుల భద్రత కోసం పోలీసులు ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నారు. భారీ వాహనాల మళ్లింపు హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న భారీ వాహనాలు మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లించ బడతాయి. కొత్త మార్గంమెడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట్, కరీంనగర్, జగ్గిత్యాల, కొరుట్ల, మెటపల్లి, ఆర్మూర్, ఆదిలాబాద్ వెళ్ళే వాహనాలు దారి మళ్లించి వెళ్ళాలి.తేలికపాటి వాహనాల మళ్లింపు హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న తేలికపాటి వాహనాలు తూప్రాన్ వద్ద మళ్లించ బడతాయి. కొత్త మార్గం, మెద్చల్, తూప్రాన్, సిద్ధిపేట్, కరీంనగర్, జగ్గిత్యాల, కొరుట్ల, మెటపల్లి, ఆర్మూర్, ఆదిలాబాద్ వెళ్లే తేలికపాటి వాహనాలను దారిమల్లి వెళ్ళవలసి ఉంది అని, ప్రజలకు జాయింట్ పోలీస్ కమిషనర్ సూచనలు చేశారు.ప్రయాణికులు ముందుగానే ప్రయాణ ప్రణాళికలు ముందే చూసుకోవాలి. మళ్లింపు పాయింట్ల వద్ద పోలీసులకు సహకరించాలి అని అన్నారు.భారీ వాహనాలు, దీర్ఘదూర ప్రయాణికులు సూచించిన మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలి అని తెలియజేసారు. మార్గ దర్శకత్వం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే ప్యాట్రోల్ బృందాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి.

## జగిని టెక్స్ టైల్స్, జగిని

## దంత వైద్య శాల వారి మట్టి వినాయక విగ్రహల పంపిణీ....

### మట్టి వినాయకులనే

### పూజించాలి పర్యావరణన్ని కాపాడాలి ... డీఎస్పీ శివరాం రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). వినాయక చవితి పండుగకు మట్టి వినాయకులనే పూజించాలని డిఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. జగిని టెక్స్ టైల్స్,జగిని దంత వైద్య శాల ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ రోడ్ లో ఏర్పాటుచేసిన శిబిరంలో మట్టి వినాయకులను డిఎస్పి శివరాం రెడ్డి, సి ఐ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ లక్ష్మయ్య లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుల వలన పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా జగిని టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు అదే విధంగా ఈ పండుగ కూడా వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు. మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. అలాగే తమ సంస్థ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు, డాక్టరు ఆదిత్య జగిని మాట్లాడుతూ పేద వారికి మా జగిని దంత వైద్య శాల తరపున ఉచిత సేవలు అందిస్తున్నమని తెలిపారు,ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య,నవీన్,రవి,మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎల్ల వేళలో అందుబాటులో ఉంటాము

## ప్రజలు రూల్స్ పాటించాలి సిఐ రమణామూర్తి



లక్సట్టిపేట :లోకల్ గైడ్.లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి.. ప్రజలకు ఏ కష్టం ఎదురైనా 24 గంటలు అందుబాటులో ఉంటామని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి మరియు ఎస్సై సురేష్ లకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు ఏ కష్టం వచ్చినా తమను సంప్రదించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా లక్షెట్టిపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ వ్యాపారుల ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే తమను తాము కాపాడుకోవడమే కాకుండా తమ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారన్నారు. మెడికల్ వ్యాపారులు రోగులకు మందులు అందించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో లక్షతిపేట యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త కిరణ్ కుమార్ ఆది సతీష్ కోశాధికారి జావేద్ గురుస్వామి పురుషోత్తమ శర్మ షాపు యజమానులు రాజేష్ అనిల్ నరేష్ రాజు కేదారి తిరుపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో

## ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాం- సిపిఎం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్) నరహంతక చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని జరిగిన చలో హైదరాబాద్ ర్యాలీపై కాల్పులు జరిపి ముగ్గురు రామకృష్ణ ,బాలస్వామి, విష్ణువర్ధన్ ల అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు అన్నారు .గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిన సందర్భంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని జరిగిన వివిధ ఆందోళన పోరాటాల్లో భాగంగా వామపక్ష పార్టీలు అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ చలో హైదరాబాద్ నిర్వహించగా బషీర్బాగ్ ఫ్లైఓవర్ దగ్గర పోలీసులతో కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలు బలిగొన్నారని, వందలాదిమంది క్షతగాత్రులు అయ్యారని గుర్తు చేశారు. ఆ పోరాట పర్యవసానమే తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజా పోరాటాల ను అనుచాలి అనుకున్న ప్రభుత్వాలు అంతమయ్యాయని అన్నారు. నాటి అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తున్న విధానాలపై సంఘటితంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, గాదె నరసింహ, గుండాల నరేష్, సలివోజు సైదాచారి, పాక లింగయ్య, సర్దార్ అలీ, బాణాల పరిపూర్ణాచారి, కత్తుల యాదయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### -సైబరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సిపి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జగద్గిరిగుట్టలో ఏడేళ్ల బాలుడిపై లైంగిక దాడి చేసిన నిందితుడు గిరిధర్ కుమార్‌కు కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.50 వేలు జరిమానా విధించింది. అలాగే బాలుడిని అపహరించి నందుకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించింది. 2017లో బాలుడిని అపహరించి హెచ్‌ఎం టి అడవిలో లైంగిక దాడి చేసిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం కూకట్ పల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎన్. అమరవతి ఈ తీర్పు వెలువరించారు. బాధితుడికి రూ.2 లక్షల పరిహారం మంజూరు చేసారు.

## డయల్-100 తో 5 మంది ప్రాణాలు,

## 15 పశువులను కాపాడిన నిర్మల్ పోలీసులు



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షం కారణంగా మాదాపూర్ వాగు ఒడ్డున చిక్కుకున్న కుటుంబాన్ని పోలీసులు రెస్క్యూ చేసి రక్షించారు.సోన్ మండలం మాదాపూర్ శివారులోని ఒక మామిడి తోటలో పని చేసే కుటుంబం రాత్రి కురిసిన భారీ వర్షంతో వ్యవసాయ క్షేత్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొద్ది గంటల్లోనే వరదనీరు వేగంగా పెరగడంతో ఐదుగురు వ్యక్తులు 15 పశువులు అందులోనే చిక్కుకున్నారు. ఈ విషయం ఉదయాన్నే డయల్%-%100 ద్వారా తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, సోన్ ఎస్ఐ గోపీ తన సిబ్బంది, రెస్క్యూ బృందం, ఎన్డి ఆర్ ఎఫ్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అతి కొద్ది సమయంలోనే పోలీసులు రక్షణ చర్యలు చేపట్టి ముగ్గురు పెద్దలను, ఇద్దరు చిన్నారులను కాపాడి సురక్షిత ప్రదేశానికి తరలించారు. అదే విధంగా 15 పశువులను కూడా కాపాడారు.ఈ ఆపరేషన్‌లో సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ గోపీ, పోలీసు సిబ్బంది, ఎన్డి ఆర్ ఎఫ్ బృందం ఉన్నారుసీఎం ఇలాఖాలో యూరియా కొరత అధికారి లను నిలదీసిన మండలం బీఆర్ ఎస్ పార్టీ నాయకులు.లోకల్ గైడ్: మద్దూరు మండలంలో యూరియా లేక రైతులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులు గంటాల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డ యూరియా దొరకాని పరిస్థితి ఉంది.ఈ విషయం పైనా %దీ=ూ% పార్టీ మండల నాయకులు ఏవో ను ఎమ్ ఆర్ ఓ గార్ని నిలదీశము రెండు రోజుల్లో యూరియా కోరత తీర్చకుంటె రైతులాతో కలిసి ఏవో ఆఫీసు మూటాడిష్టం అని ఆఫీసర్ లను హెచ్చరించాము గాథా ప్రభుత్వంలో యూరియా కొరత లేకుండా రైతులకు సరఫర చేసారు ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల బతుకులు ఆగమైనవి, సీఎం ఇలాకలో యూరియా రైతులకు అందక పోవడం సిగ్గుచేటు,ఇది పునరావృతం అయితే రైతులాతో కలిసి ఏవో ఆఫీసు ముట్టడిస్తాం ఈ కార్యక్రమ ములో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్, మండల నాయకులు నెల్లి రాములు భాస్కర్ రవి శేఖర్ తధితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయుల హాజరు పరిశీలన,

### డిజిటల్ పద్ధతుల్లో బోధన ప్రాముఖ్యం,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: గురువారం నాగర్ కర్నూలు నియోజకవర్గం తెలకపల్లి మండలంలోని కారువంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుడుగా మారి గణితం సులభంగా అర్థమ య్యేలా 9వ,10వ తరగతుల విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో సులభతరంగా అర్థమయ్యే మేలు కులాలను నేర్పించారు. గణిత శాస్త్రాన్ని అర్థం చేసుకుంటే చాలా సులభమని, పరీక్షలో ప్రశ్నలకు జవాబులు రాయవచ్చునని ఉదాహారణలతో విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. స్లోరన్నర్స్ (నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులు) కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారికి చిన్నచిన్న ఉదాహరణలు చూపిస్తూ, దశలవారీగా బోధిస్తే గణితం కూడా సులభంగా అర్థమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డిజిటల్ విధానం ద్వారా పాఠాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించి, విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుల హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. హాజరుకాని ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఎందుకు హాజరు కాలేదు వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. శుభ్రత పాటించడం వలన విద్యార్థులలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, పచ్చదనం కోసం మొక్కలు నాటి పాఠశాల అందాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో వండాలని, విద్యార్థులకు రోజువారి మెనూపరంగా గుడ్డును అందించాలని సూచించారు.అనంతరం కారువంగా ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు.వర్షంతో తరగతి గదుల పైకప్పు లీకేజీని కలెక్టర్ పరిశీలించారు.పాఠశాల తరగతి గదుల పక్కనుండి వెళ్తున్న మురుగునీటి కాలువను పరిశీలించారు. మరమ్మతులకు కావలసిన ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు కలెక్టర్ వెంట ఇన్చార్జి హెచఎం మురళీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## భారీ వర్షాల తో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు,

### అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం పరిశీలించారు. శాంతినగర్ చౌరస్తా, సోఫీనగర్, తిరుమల టాకీస్ పరిసరాల్లో పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, స్థానికులతో మాట్లాడారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తితే వెంటనే కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132కి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాఖాలో యూరియా కొరత అధికారి లను నిలదీసిన మండలం బీఆర్ ఎస్ పార్టీ నాయకులు.



లోకల్ గైడ్: మద్దూరు మండలంలో యూరియా లేక రైతులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులు గంటాల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డ యూరియా దొరకని పరిస్థితి ఉంది.ఈ విషయం పైనా పార్టీ మండల నాయకులు ఏవో ను ఎమ్ ఆర్ ఓ గార్ని నిలదీశము రెండు రోజుల్లో యూరియా కోరత తీర్చకుంటె రైతులాతో కలిసి ఏవో ఆఫీసు మూటాడిష్టం అని ఆఫీసర్ లను హెచ్చరించాము గాథా ప్రభుత్వంలో యూరియా కొరత లేకుండా రైతులకు సరఫర చేసారు ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల బతుకులు ఆగమైనవి, సీఎం ఇలాకలో యూరియా రైతులకు అందక పోవడం సిగ్గుచేటు,ఇది పునరావృతం అయితే రైతులాతో కలిసి ఏవో ఆఫీసు ముట్టడిస్తాం ఈ కార్యక్రమ ములో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్, మండల నాయకులు నెల్లి రాములు భాస్కర్ రవి శేఖర్ తధితరులు పాల్గొన్నారు

## 2029లో బీసీ రాజ్యం రావాలి

### -తప్పని సరి బీసీ సిఎం సుదగాని..హరిశంకర్ గౌడ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఉప్పల్ వినాయక చవితి సందర్భంగా క్యూ న్యూస్ కార్యాలయంలో విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ



పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలు రాజకీయంగా బలపడాలి. 2029లో తప్పనిసరిగా బీసీ రాజ్యం రావాలి. బీసీ వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా బీసీ సీఎం రావడం సమయం ఆసన్నమైంది అని స్పష్టం చేశారు. అలాగే ఆయన, తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల కోసం జరుగుతున్న ఉద్యమాన్ని అభినందించారు. ఈ ఉద్యమం ఫలించి, బీసీలకు తగిన గౌరవం, రాజకీయ ప్రాధాన్యం దక్కాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, సుకర్ల రంగన్న, యువ నాయకులు, సిద్ధగోని సుదర్శన్ గౌడ్, బండారి రవీందర్, బండారి ప్రవీణ్, గిరి, తదితరులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధితులకు సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన

### -కూకట్ పల్లి ఇంచార్జి..బండి రమేష్





కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ రాజు కాలనీలోని రాసమల్ల అనసూయ (69) అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో చేరారు. వైద్యులు ఆమెకు స్టంట్ ఐవిల్ బెలూన్ సర్జరీ చేయాలని సూచించడంతో, వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావుని సంప్రదించగా వెంకటేశ్వర్ రావు మార్గదర్శకత్వంలో, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా సీఎం సహాయనిధి దరఖాస్తు చేయగా, ప్రభుత్వ అనుమతితో ఎల్ఓసి ద్వారా రూ.4 వేలు మంజూరైంది.ఈ చెక్కును హైమదర్గాపడల లోని కాంగ్రెస్ కార్యాలయంలో బండి రమేష్ బాధితుల కుమారుడు రాజేందర్ కి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళ కుమారుడు సిఎం రేవంత్, బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్ తదితరులు పాల్గొన్నారు

## నేతాజీనగర్ కాలనీలో ఘనంగా వినాయక పూజాలు

### -పాల్గొన్న..కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నేతాజీనగర్ కాలనీలో యువత ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ఏకదంత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వినాయక నవరాత్రుల సందర్భంగా విఘ్నేశ్వరుని ప్రతిష్టాపన చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారికి తీర్థప్రసాదాలు సమర్పించి భక్తులకు పంచడం ఆనవాయి తీగా కొనసాగుతుందని చెప్పారు. స్వామివారి కరుణ కటాక్షాలు అందరికీ లభించి ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. కాలనీ పెద్దలు, మహిళా సోదరీమణులు, యువజన నాయకులు, ప్రత్యేకంగా పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజే రాజు, ఉపాధ్యక్షులు రాయుడు, భేరి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వినయ్, నాగచంద్రశేఖర్, భేరి చంద్రశేఖర్ యాదవ్, సాయిరాజ్, శివ, అశోక్, లవన్ చారి, శ్రీను, వినయ్ చారి, సాయి, లడ్డు, సతీష్, బాలు, మహేందర్, విగ్నేష్, లోకేష్, శేఖర్, పుష్పలత రెడ్డి, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీపై గీతం విద్యార్థులకు వర్క్‌షాప్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ శిక్షణను అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు, గీతం పూర్వ విద్యార్థి ఆకాష్ గుడాల అందించారు. భవన నిర్మాణాలను కెమెరా లెన్స్ ద్వారా సృజనాత్మకంగా పట్టుకోవడం, వాటిని ఆకర్షణీయమైన



కథనాలుగా మార్చడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. విద్యార్థులకు కూర్పు, ఫ్రేమింగ్, లైటింగ్, దృక్పథం వంటి ప్రాథమిక సూత్రాలను వివరించిన ఆకాష్, ఆర్కిటెక్చరల్ స్పేస్‌లను చిత్రీకరించే సమయంలో గమనించాల్సిన సాంకేతిక, సృజనాత్మక అంశాలను వివరించారు.డీఎస్‌ఎల్‌ఆర్ వాడకం, ప్రొఫెషనల్ ఎడిటింగ్ టెక్నిక్‌లపై కూడా మార్గదర్శనం చేశారు. విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో వాస్తు చిత్రణలో కొత్త దృక్పథాన్ని ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీ డిజైన్ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఆశాజనకమైన కెరీర్ మార్గంగా ఎదగగలదన్న అవగాహన కలిగింది.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో

### -మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకు ని చందానగర్ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వినియోగదారు లకు, భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ అంబటి, మత బండి, నరేష్ నల్లా, శ్రీకాంత్ కోహీర్, కీర్తి బానోత్,బిధర్మ కుమార్ లతో కలిసి పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ కోరారు. అందులో భాగంగానే తమ బ్రాంచ్ ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని పేర్కొన్నారు.

## ఇషా బ్యాంక్వెట్స్ అండ్ లగ్జరీ రూమ్స్ ప్రారంభం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఓల్డ్ లింగంపల్లి పక్కన బొజ్జ గణపయ్య ఆశీస్సులతో మీరు, మీ కుటుంబ సభ్యులు ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, సకల విజయాలతో నిండినవినాయక చవితి శుభాకాంక్షలు. నేటి నుండే మీ రాయల్ అనుభవం ప్రారంభం. "బుకింగ్స్ ప్రారంభం"పెళ్లిళ్ళు, జీవితంలో చిరస్మరణీయమైన క్షణాలను మరింత భవ్యంగా వార్షికోత్సవాలు, మధుర జ్ఞాపకాలను మళ్లీ సజీవం చేసుకోండి. నిశ్చితార్థాలు, కొత్త జీవితానికి రాజ సమానమైన ఆరంభం.సెమినార్లు, మీ ఆలోచనలకు ప్రేరణ ఇచ్చే వేదిక, పుట్టినరోజులు, ఆనందోత్సవాలకు ప్రత్యేక వాతావరణం. మావేశాలు, వ్యాపారానికి, మైత్రికి సముచిత స్థలం 100 నుండి 1000 మందికి సరిపడే విస్తృత హాల్స్, వేర్వేరు హాల్స్ సౌకర్యం, ఆధునిక సౌకర్యాల తో పూర్తిగా సన్నద్ధం రాయల్ ఇంటీరియర్స్, అద్భుత వాతావరణం చిరునామా, విశాల్ మెగా మార్ట్ పైన, శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి పక్కన, పెట్రోల్ బంక్.వెబ్‌సైట్ www.ishabanquets. comఇమెయిల్::ishabanquets @gmail.comసంప్రదించ వలసిన ఫోన్ నంబర్లు:7995738777, 7995739777

## వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలో

### -పాల్గొన్న..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినం సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు దర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించగా, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి విజయపథంలో నడిపించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. పఠాన్ చేరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ, నేటి నుండి తొమ్మిది రోజులపాటు జరగనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలం లో యూరియా కొరతతో రైతుల గోస

### రైతుల గోస విని వెంటనే

### స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండలం,తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి పై అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి ఒక బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు, అని తెలిపారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారనికెసిఆర్ గారి హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.నాడు కెసిఆర్ గారి హయాంలో ఆరు నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న కుక్క కాట్లు

### -పట్టించుకొని ప్రభుత్వాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుక్క కాట్ల ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సగటున రోజుకు 300 కేసులు వెలుగుచూస్తుండగా, గత మూడు ఏళ్లలో 3.4 లక్షలకు పైగా ఘటనలు నమోదయ్యా యి. మహానగర పాలక పరిధిలోనే రోజువారీగా వందకు పైగా కేసులు వస్తున్నాయని



నిపుణులు చెబుతున్నారు. వీధికుక్కల దాడులు శారీరక గాయాలతో పాటు చిన్నారులలో మానసిక భయానక పరిస్థితులు సృష్టిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రేబీస్ నివారణకు సమయానికి వ్యాక్సిన్, మానసిక వైద్య సహాయం అందుబాటులో ఉంచాలని సూచిస్తున్నారు.జంతు హిత సంఘాలు వంధీకరణ, టీకాలు వంటి మానవీయ చర్యల ద్వారానే సమస్యను దీర్ఘకాలికంగా పరిష్కరించవచ్చని వాదిస్తుండగా, ప్రజలు భద్రత కోరుతున్నారు. నిపుణులు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హితవు పలికారు

## నిర్మాణరంగ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

### రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు పిలుపునిచ్చారు . గురువారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ పట్టణ మహాసభ సలివోజు సైదాచారి పాక లింగయ్య ల అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. 1996 కేంద్ర నిర్మాణరంగ సంక్షేమ చట్టం ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2009 భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని దాని ద్వారా 9 రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో ఇస్తున్న ఆరు లక్షల 30 వేల రూపాయలను 10 లక్షలకు పెంచాలని సాధారణ మరణానికి ఇస్తున్న లక్ష 30 వేలు ఐదు లక్షలకు పెంచాలని ప్రసూతి వివాహ కానుకలు 30 వేల నుండి లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. అడ్డా ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్డా మీదికి పనికొచ్చిన వారికి పేరు నమోదు చేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలని ఇండ్లు లేని కార్మికులకు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఒక సిఐటియు మాత్రమేనని అన్నారు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకంతో పాటు ఇంటి యజమానుల ద్వారా కూడా లక్షలాది



రూపాయలు ఇప్పించి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు నిర్మాణరంగ కార్మికులు తమ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటమే తప్ప మరో మార్గం లేదని అన్నారు నల్గొండ పట్టణంలో సెప్టెంబర్ 20న జిల్లా మహాసభ సెప్టెంబర్ 24,25 భద్రాచలంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించి పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు యూనియన్ అధ్యక్షులు సలివోజు సైదాచారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం పట్టణ నూతన కమిటీని 23 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు సలివోజు సైదాచారి కార్యదర్శి అవుట రవీందర్ కోశాధికారి దేవురపల్లి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు పాక లింగయ్య కత్తుల జగన్ నోముల యాదయ్య సాగర్ల మల్లయ్య గడగోజు వెంకటాచారి సహాయ కార్యదర్శిలు భీమనపల్లి శంకర్ ,వల్లపు సైదరాజు, తవుడోజు నాగచారి ఏరాజు, బైరోజు ఆంజనేయులు కార్యవర్గ సభ్యుల గా ఉంగరాల సైదులు గుంజ లక్ష్మణ్ పిట్టల రమేష్ పోన్నెబోయిన లింగస్వామి, దుప్పలపల్లి శంకర్ కొండ నాగయ్య తదితరులను ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ ఐతరాజు రామచంద్రు ప్రభు చారి బ్రహ్మచారి దాసరి నాగరాజు నాంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితోనే రాష్ట్రంలో ఉచిత విద్యుత్ .

### సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు పబ్బు వీరస్వామి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).నాటి విద్యుత్ ఉద్యమ పోరాట స్ఫూర్తితోనే రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలవుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం మగ్దూమ్ లో బషీర్ బాగ్ విద్యుత్ పోరాటం లో అమరవీరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగిందని, అన్ని రాజకీయ పార్టీలు చలో హైదరాబాద్ పిలుపునిస్తే ర్యాలీకి అప్పటి రాష్ట్ర కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. చలో హైదరాబాద్ ర్యాలీపై నరహంతకుడు చంద్రబాబు ఆదేశాలతో పోలీసులు జరిపిన లాఠీచార్జి, తుపాకుల కాలుపుతో ముగ్గురు అమరులు అయి ఎంతోమంది క్షతగాత్రులు కావడం జరిగిందని పేర్కొన్నారు. నాటి అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తున్న విధానాలపై సంఘటితంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైది రెడ్డి, సహాయ కార్యదర్శి, వి లెనిన్, నందం, ముండ్ల ముత్యాలు, కోమటిరెడ్డి ప్రద్యుమారెడ్డి, ఎస్ కె మదర్, యూసుఫ్, వీరయ్య,సుజాత, విజయ,ధనలక్ష్మి, సర్దార్,చంద్ నాగమ్మ,రేణుక, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్‌లో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### -కాలనీ అధ్యక్షులు..బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సహకారంతో నేతాజీనగర్ కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ..కెమికల్ విగ్రహాలు పర్యావరణానికి హానికరం అని, భక్తి భావంతో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి నిమజ్జనం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్లు భరత్ రెడ్డి, రాందాస్, సిబ్బంది, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకర్ మార్వాడి, మణికంఠ, మురుగన్ వేలు, సాయిచంద్ పైల్వాన్, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు.కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకుగాను దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు.అలాగే ఊట్కూరు నుండి6 బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు.

# అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

### జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్ కానిస్టేబులతో సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. రాజీకాదగిన



పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ - పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు,లైజన్ ఆఫీసర్ ఘని, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గాడి జిల్లా ప్రతినిధి):విద్యుత్ పోరాట అమరవీరుల స్పూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు.విద్యుత్ పోరాట అమరవీరుల వర్ధంతి కార్యక్రమం స్థానిక మంచికంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది.ముందుగా అమరవీరుల చిత్ర పటానికి కనకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరవై ఐదు సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయడంలో భాగంగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాడని అన్నారు.చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలను నిరసిస్తూ మూడు నెలల పాటు ఆందోళన పోరాటాలు ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తూ వేలాదిమంది ప్రజలతో హైదరాబాద్ చేరుకోగా కర్కశ చంద్రబాబు ప్రభుత్వం లాటరీ చార్జీ చేయడంతోపాటు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపించిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామిలు మరణించారని అన్నారు. అమరవీరుల పోరాట ఫలితంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెనక్కు తగ్గిందని నాటినుండి నేటి వరకు ఏ ప్రభుత్వాలు కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసం చేయలేదని ఆయన తెలియజేశారు. ప్రజా పోరాటానికి అంతటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకొచ్చి ప్రజలపై భారాలు మోపడానికి సిద్ధమవుతుందని ఈ కుట్రలను విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు కాళంగి హరికృష్ణ,నాగకృష్ణ, వై.వెంకటేశ్వరరావు, జలాల్, సతీష్, సలీం,విజయ్, మోహన్ సింగ్, సంధ్య,రుహీనా తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు

### -గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు

### -జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రానున్న గణేష్ నవరాత్రి నిమజ్జనాల కోసం అవసరమైన ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో పలు ప్రాంతాలను సందర్శించిన ఆయన శానిటేషన్ పరిస్థితులు, రోడ్ల స్థితిగతులు, చెరువుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరగబోయే గణేష్ ఉత్సవాలు ఆహ్లాదకర వాతావరణంలో సజావుగా సాగేందుకు సమన్వయంతో ముందస్తు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ జరగాలని శానిటేషన్ అధికారులకు ప్రత్యేకంగా ఆదేశించారు. తనిఖీలో భాగంగా దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువులను ఆయన పరిశీలించారు. సాకి చెరువు వద్ద గల బేబీ పాండ్ను గణేష్ నిమజ్జనానికి సిద్ధం చేయాలని సూచించారు. గంగారం చెరువు పరిసర ప్రాంతాలలో డెంగ్యూ కేసులు వెలుగుచూశాయని, నియంత్రణ చర్యలు తక్షణమే చేపట్టాలని ఎంటమాలజీ శాఖకు ఆదేశించారు. అలాగే గంగారం చెరువులో ఉన్న వాటర్ హై సిల్టింగ్ తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, చెరువు నుండి వచ్చే వ్యర్థాలను వెంటనే తొలగించాలన్నారు. వారం రోజులలో ఈ పనులు పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డార్క్ స్పాట్స్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహాల ర్యాలీ రూట్ లలో రహదారులు బాగుండేలా చర్యలు తీసుకోవాలని, పాట్హోల్స్ వెంటనే పూడ్చాలని ఆదేశించారు. బీటీ రోడ్లపై డిడిఎమ్ లేయరింగ్ పనులు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కూడా ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హేమంత్ బోర?డే తో పాటు శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై అవగాహన




గద్వాల, లోకల్ గైడ్ :గద్వాల మండలం పూడూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం, వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని, అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు. చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని, చదువు ఒక్కటే మన భవిష్యత్తును మార్చగలదని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని తెలిపారు. ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100, 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి అని అన్నారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లకు అవకాశం ఉందన్నారు. బాలలు అందరూ కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు. ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందన్నారు. అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని, పిల్లలు ఆరోగ్య వంతంగా విద్యతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు. భేటీ బచావో భేటీ పడావో మహిళా సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న, సిబ్బంది సరోజ, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ జయ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.70 లక్షలతో అధునాతన భవన నిర్మాణం

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.




గట్టు, లోకల్ గైడ్:గట్టు మండల అభివృద్ధికి నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయల నిధుల నుండి 70 లక్షలతో అధునాతన భవన నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం గట్టు మండల కేంద్రంలో నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గట్టు మండల అభివృద్ధికి విశేష కృషి చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు మెమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రధాని 2023 లో దేశంలో అత్యంత వెనుకబడిన 500 మండలాలను గుర్తించి, వాటి అభివృద్ధి కొరకు జిల్లాలోని గట్టు మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి 32 సూచికలతో వివిధ రంగాలలో అభివృద్ధి పనులు చేపడుతూ 100 వ స్థానం నుండి దేశంలోనే ఐదవ స్థానానికి గట్టు మండలం తీసుకు రావడం జరిగిందని అన్నారు. మండల అభివృద్ధికి రాజకీయపరంగా, పరిపాలనాపరంగా అన్ని విధాల సహాయ సహకారాలతో మండలంలో వివిధ శాఖల అధికారుల విశేష కృషి ఫలితంగా మంచి అభివృద్ధిని సాధించడం జరిగిందని అన్నారు. దేశంలో ఐదవ స్థానం రాష్ట్రంలో



రెండవ స్థానం సాధించి నందుకు గాను రాష్ట్ర గవర్నర్ జిల్లా అధికారులకు ఘనంగా సన్మానించారని, ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందించిన అధికారులను గుర్తించి సన్మానించుకోవాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషితో గట్టు మండలంలో వైద్య, విద్య, వ్యవసాయ రంగాలతో పాటు సామాజిక అభివృద్ధి, మౌలిక సదుపాయాలను రాబోవు రోజులలో అధికారులు విశేష కృషి చేసే దేశంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాలతో పాటు అంగన్వాడి కేంద్రాలలో అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయంతో పాటు అవసరమైన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేసుకుంటే రాబోవు సమయంలో ఆస్పిరేషన్ బ్లాక్ క్రింద జిల్లా దేశంలోని మొదటి స్థానం చేరుకుంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బేసిక్ విద్యను అందిస్తే అది వారి భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. మండలంలో బాల్య వివాహాలను నిర్మూలించి నప్పటికీని, ఆడపిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను, రివాల్వింగ్ ఫండ్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గట్టు వెనుకబడిన మండలం కాకుండా అభివృద్ధి చెందిన మండలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. గ్రామాల అభివృద్ధికి గ్రామ కార్యదర్శులు పాత్ర ఎంతో కీలకమని, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి మండలాన్ని దేశంలో ఆదర్శంగా నిలపాలన్నారు. గట్టు మండల అభివృద్ధికి అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయలలో 70 లక్షలతో అధునాతన సాంకేతికత గల భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సంపూర్ణత అభియాన్ లో గట్టు మండల అభివృద్ధికిగాను దేశంలో 5వ స్థానం సాధించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని ఈ విజయం గట్టు కుటుంబం సాధించిన ఘనత అని ఆయన అభివర్ణించారు. గట్టు మండలం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఆనవాయితీగా ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మీరు చేసిన సేవలను దేశం గుర్తించి ఐదవ స్థానం కల్పించిందని, రాబోవు రోజులలో గట్టు మండలం రూపురేఖలు మార్చే విధంగా అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుదాం అన్నారు. మండలంలో విద్య వైద్య వ్యవసాయ రంగాలతో పాటు ఇతర ప్రాధాన్యత రంగాలలో విశేష కృషి ఫలితంగా దేశ స్థాయిలో గుర్తింపుతో పాటు మండల అభివృద్ధికి కోటి రూపాయలు ప్రోత్సాహం పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. మండలంలో పనిచేస్తున్న అధికారుల సమిష్టి కృషి ఫలితంగా రాబోయే రోజులలో గట్టు మండలాన్ని దేశంలో మొదటి స్థానం దక్కించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ ఆస్పిరేషన్ బ్లాక్ గట్టు మండలంలో ఉత్తమ సేవలందించిన జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులకు ఎన్జీవోలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీవో చెన్నయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, హెడ్మాస్టర్లు, ఏఎన్ఎం లు, అంగన్వాడీలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైమరీ విద్యా బోధన ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించాలి జిల్లా కలెక్టర్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొనసాగించాలని అలాగేఉపాధ్యాయులు, విద్యార్థులు 100% హాజరు అయ్యేలా చూడాలని విద్యాశాఖ సమీక్షలో కూలంకషంగా చర్చించిన, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణ ను కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖ సమీక్ష సమావేశంలో పాఠశాలల పర్యవేక్షణ విధానం, యుడైస్ నమోదు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, ముఖ హాజరు, ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి, ఉల్లాస్, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ, ప్రీ ప్రైమరీ పాఠశాలల ప్రారంభంపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష, డి ఈ. ఓ రమేష్ కుమార్ తో కలిసి ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎం లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ అత్యంత కీలకం అని, జిల్లాలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడం పై కలెక్టర్ తీవ్ర అసహనం



వ్యక్తం చేశారు.ఒక మాసంలో మండల విద్యాధికారి 20 పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు 12 పాఠశాలలు పర్యవేక్షణ చేసి, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉండగా, జిల్లాలో కొన్ని మండలాల విద్యాధికారులు, కొందరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.జిల్లాలో కొనసాగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, యుడైస్ విద్యార్థుల వివరాల నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడం తో కలెక్టర్ మండల విద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం తాడూరు, పెద్దకొత్తపల్లి మండలాల్లోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయన్నారు.విద్యార్థుల యుడైస్ నమోదుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో చదువుతున్న 1,28,973 మంది విద్యార్థులకు గాను ఇప్పటివరకు 1,24,888 మంది విద్యార్థుల నమోదు ప్రక్రియను పూర్తి చేయగా 4085 మంది విద్యార్థుల నమోదు ప్రక్రియను ఇంకా చేయాల్సి ఉందని రానున్న వారం రోజుల్లో 100% ఆన్లైన్లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ మండల విద్యాధికారులను ఆదేశించారు.అత్యల్పంగా విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసిన మండలాల విద్యాధికారులను కలెక్టర్ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు జిల్లాలో 22 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ విధానం ద్వారా బోధనా పద్ధతులను నిర్వహించేందుకు అభ్యసన బోధన వివరాలతో లాగిన్ అయి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు చేపట్టిన ఏఐ బోధనా ప్రక్రియలను పర్యవేక్షించకుండా ఎందుకు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు.కేవలం 22 పాఠశాలల్లో నిర్వహించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ బోధనా పద్ధతులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వీడాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మండల విద్యాధికారులు కృషి చేయాలని, పర్యవేక్షణను పెంచి విద్యార్థులకు మెరుగైన విద్య భోజనం వసతులను సమకూర్చేందుకు పర్యవేక్షణాలను మరింతగా పెంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 21 పాఠశాలల్లో నూతనంగా ప్రారంభించనున్న ప్రీ ప్రైమరీ తరగతులను అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసి విద్యార్థులను ఆకర్షించే స్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, విద్యా విధానంతో పాటు నాణ్యమైన రుచికరంగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, కొన్ని పాఠశాలల్లో వారానికి మూడుసార్లు విద్యార్థులకు గుడ్లను అందించడం లేదని, తప్పనిసరిగా మెనూ పాటించేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుతో పాటు ఉపాధ్యాయుల హాజరు 100% ఉండాలని, ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్లు మధ్యాహ్నం వరకు కూడా సంతకాలు చేయడం లేదని, తను పాఠశాలల సందర్శన సందర్భంగా గుర్తించడం జరిగిందని, ప్రతిరోజు ఉదయం 9 గంటలకు హాజరు రిజిస్టర్లు ఉపాధ్యాయులు తప్పనిసరిగా సంతకాలు చేయాలని, లేకుంటే గైర్హాజరుగా పరిగణించాలని, ఉపాధ్యాయులు తమ సెలవులను ముందస్తుగానే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు.ప్రతి మాసం చివరి గురువారం విద్యాశాఖ పై సమీక్ష ఉంటుందని, వచ్చే సమీక్ష నాటికి మెరుగైన ఫలితాలు, ఈ సమావేశంలో సూచించిన అంశాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రెండో జత ఏకరూప దుస్తులను వచ్చే నెల మొదటి వారంలోగా అందజేయాలని, ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులకు ఎలాంటి నిధుల కొరత లేదని, నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలోని అందుబాటులో ఉన్నాయని పనులు పూర్తయిన వెంటనే ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా ప్రతి పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణాలకు కావలసిన ప్రతిపాదనలను పంపాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఏసీ రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి మురళీధర్ రెడ్డి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం

## నైతిక విలువలకు కట్టుబడిన మహెూన్నత వ్యక్తి సురవరం

18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలని పోరాడిన వ్యక్తి సూరవరం



కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఆయన తన తుది శ్వాస వరకు ప్రజల తరపున పోరాడారన్నారు. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనీ, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి. దేశంలో ధనిక పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించండి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు,జైళ్లు, నిర్బంధాలు ఎదుర్కొని ధైర్యంగా పోరాడిన దీరుడు సురవరం సుధాకర్ రెడ్డి,తన ఆశయమైన మార్క్సిజం లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజల పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్జి,ల్లా సమితి సభ్యులు కల్పన, దీవెన, స్వప్న,స్రవంతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించిన వారికీ ఈ చలాన్- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు.



గద్వాల, లోకల్ గైడ్ :పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించిన వారికీ తప్పకుండ ఈ చలాన్ జరిమానాలు విధించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. అందులో గద్వాల పట్టణం సీసీ కెమెరాలు కామాండ్ కంట్రోల్ రూమ్ లో విసిబుల్ అవుతున్న వివరాలు, ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ విదిస్తున్న జరిమానాలు, తదితర వివరాలను సిబ్బంది ఎస్పీ కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ తప్పకుండ జరిమానాలు విధించడంతో పాటు ఆ ఏరియాలలో లాన్ ఆర్డర్ వంటి విషయాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియ జేయాలనీ, అలాగే గణేష్ ఉత్సవాలను, నిమజ్జనం జరిగే రోజులలో ఊరేగింపులను పోలీస్ కామండ్ రూమ్ ద్వారా విక్షించి లాన్ ఆర్డర్ కు సంబందించిన విషయాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసేలా ఉండాలని అన్నారు. అలాగే పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్, ఐటీ, సైబర్ క్రైమ్ విభాగాలలో కార్యాలయాలలో పరిసరాలను పరిశీలించి సంబంధిత టేబుల్స్, కంప్యూటర్స్ పరికరాలను నిత్యం శుభ్రపరచు కోవాలన్నారు.కార్యాలయంలో రికార్డ్స్, పరిశుభ్రత 5 ఎస్ కు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట డీసీ ఆర్బీ ఎస్సై స్వాతి, సీసీ లోహిత్, ఆయా విభాగాల సిబ్బంది ఉన్నారు.

## చందానగర్ పోలీసుల సమయస్ఫూర్తితో -ఆత్మహత్యా యత్నం విఫలం చేసిన పోలీస్ లు





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ ల సమయస్ఫూర్తితో ఆత్మహత్య ప్రయత్నం విఫలం చేసిన చందానగర్ పోలీసులు చందానగర్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 04.00 గంటల సమయంలో నిజాంపేట్ నివాసి సురేష్ ఎలియాస్ కృష్ణయ్య (వయసు 31 సంవత్సరాలు) వ్యక్తిగత సమస్యల కారణంగా చందానగర్ రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య యత్నం చేసేందుకు ప్రయత్నించాడు.సమాచారం అందిన వెంటనే డయల్ 100 ద్వారా చందానగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని అతన్ని రక్షించారు. అనంతరం అతనికి కౌన్సెలింగ్ చేసి, సురక్షితంగా తల్లి దండ్రులకు అప్పగించారు.

## 175వ నేత్రదానం ఆమె కుటుంబ సభ్యుల త్యాగం..

### అమ్మ కళ్ళు సజీవం...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు ప్రాంతానికి చెందిన అలుగుబెల్లి సుజాతమ్మ (70 ఏళ్లు) గురు వారం పరమపదించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ రాయల్ కార్యదర్శి సుధాకర్ రెడ్డి చేవారి కుటుంబ సభ్యులు మానవతా భావంతో ముందుకు వచ్చి నేత్రదానానికి అంగీకరించగా, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ %-% ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉ 10.30 గంటలకు నేత్రదానం ద్వారా టెక్నీషియన్ బచ్చలకూర జానీ చే నేత్రదానం ద్వారా కార్నియా అను కంటి పొరలను సేకరించారు.వీరి కుటుంబ సభ్యులైన అలుగువెల్లి సుజాతమ్మ కుమార్తెలు కవిత, గీత మరియు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ మాలే సంతోష్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ రెడ్డి, డాక్టర్ స్వాతి రెడ్డి, అలుగుబెల్లి వనజాత మాజీ కౌన్సిలర్, వడ్లపల్లి సుధాకర్ రెడ్డి, కొప్పుల సుధాకర్ రెడ్డి, మైల అశోక్ రెడ్డి, వారి తండ్రి మాలే కొండల్ రెడ్డి, తమ్ముడు వెంకట్ రెడ్డి, అల్లుడు శ్రీధర్ రెడ్డి, దేవి రెడ్డి, సాగర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి తదితరులు ఈ నేత్రదాన కార్యక్రమానికి సహకరించారు. “ఈ కార్నియా పొరల ద్వారా ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు చూపు ప్రసాదించవచ్చు అని, ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు అని, “విషాద సమయంలో కూడా మానవసేవ కోసం నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ట్రస్ట్ చైర్మన్ లయన్ కె వి ప్రసాద్ తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు డా. దామర యాదయ్య మాట్లాడుతూ “మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయాలి అని, ఒకవేళ. పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచినట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయవచ్చు” అని సూచిస్తూ, ఇప్పటివరకు 175 నేత్రదానాల ద్వారా 350 కార్నియాలను సేకరించి, 350 మందికి పైగా కార్నియల్ అంధులకు చూపుని ప్రసాదించ కలిగాము అని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.నేత్రదానం చేయదలచిన వారు తమ



కోఆర్డినేటర్లు కోట సరిత ను 9640807775 లేదా చంద్రశేఖర్ చిరునోముల 9948143299 ను 24%ఇ%7 సంప్రదించవచ్చు అని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, శ్రీమతి ఏచూరి శైలజ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి పలువురు ప్రముఖులు అనంతలక్ష్మి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# సమాజానిర్మాణంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర పోషిస్తారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.విద్యార్థులు దారి తప్పకుండా క్రమశిక్షణతో చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ప్రతి పాఠశాలలో అత్యవసర సందర్భాలలో తప్పించి సోమ, మంగళవారాలు ఉపాధ్యాయులు తప్పనిసరిగా నూరు శాతం హాజరు కావాలని ,అదేవిధంగా తక్కిన రోజుల్లో టీచర్ల హాజరు శాతం పెంచాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1 నుండి ప్రతి రోజు 9,10 తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, అదేవిధంగా 6,7,8 తరగతుల విద్యార్థులకు “ప్రగతి గ్రూప్స్” పేరిట అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో, ప్రతి విద్యార్థి నెలలో పది రోజులు తెలుగు చదవాలని(పఠనోత్సవం),మరో పది రోజులు చూసి మంచిగా రాయాలని, చివరి పది రోజులు బేసిక్ మాథ్స్ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశింస్తూ వీటిలో ప్రతిభ చూపెట్టిన విద్యార్థులను బహుమతులు ఇచ్చి ప్రోత్సాహించేందుకు ప్రతి కాంప్లెక్స్ హెడ్ మాస్టారు కి 3000 రూపాయలు కలెక్టర్ మంజూరు చేశారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నెలలో 15 పాఠశాలలు తనిఖీ చేయాలని,తనిఖీలు చేసినప్పుడు ఎఫ్ ఎల్ యన్, ఎల్ ఐ పి లపై, అలాగే విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ చదివించాలని, పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ ,తదితర అంశాలపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. 9,10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి గరిష్టంగా ప్రతి విద్యార్థి 90% మార్కులు, కనిష్టంగా 70 శాతం మార్కులు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని, దీనికి మీ వంతు సహకారంగా పిల్లలను ఇంటి వద్ద బాగా చదివిపించేలా చూడాలని వారికి తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా అదనపు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు అవసరం ఉంటే తమకు తెలియజేయాలని, అదేవిధంగా రెండో జత యూనిఫామ్ మహిళా సంఘాలకు కుట్టడానికి ఇవ్వడం జరిగిందని, కుట్టటం పూర్తయిన చోట వెంటనే విద్యార్థులకు అందించాలని సూచించారు. తాను సందర్శించిన పాఠశాలలో ఐఎఫ్ పి ప్యానల్ ఉపయోగించిన పాఠశాలలో విద్యాబోధన బాగుందని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ లో ఒకాబులరీ లో భాగంగా ముందుగా కీలక పదాలు నేర్పించాలని సూచించారు.శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని ఖాళీ చేపించి వేరే భవనంలో పాఠశాలలు నిర్వహించాలని, ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉంచే ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని, ఎకో క్లబ్స్ లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,కోఆర్డినేటర్లు జనార్ధన్,శ్రావణ్ కుమార్,రాంబాబు,పూలమ్మ,ఎంఈవోలు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరయ్యారు

## ఒకరి నేత్రదానం - ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుంది

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కి రవికుమార్



నాగర్ కర్నూల్ జిల్లా (లోకల్ గైడ్).40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు 25 2025 వరకు నిర్వహించడం జరుగుతుంది అని,ఒకరి నేత్ర దానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. నాగర్కర్నూల్ జిల్లా పాత కలెక్టరేట్ కార్యాలయంలో నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు ఏర్పాటు చేసిన కంటి పరీక్షా శిబిరంలో 68 మందిని పరీక్షించి, అర్హులైన 21 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్స కొరకు ప్రత్యేక అంబులెన్స్ వాహనం ద్వారా మహబూబ్ నగర్ లయన్స్ రామ్ రెడ్డి హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించారు మరియు నీతి ప్రధాన ఆవశ్యకత గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూభారతదేశంలో ఒక కోటి మందికిపైగా అంధులు ఉన్నారు వారిలో అత్యధికంగా కంటి శుక్లం వలన చూపు కోల్పోయిన వారే. అదృష్టవశాత్తు శుక్లము వలన పోయిన దృష్టిని కృతిమ కటకాలతో చిన్న శస్త్ర చికిత్స ద్వారా తిరిగి పొందవచ్చు.20 లక్షలకు పైగా భారతీయులు కార్నియల్ అంధత్వానికి గురయ్యారు వారిలో 60 శాతం పైగా 12 ఏళ్లలోపు వయసుగల వారే.కార్నియా అంధత్వము వలన పాడైన కార్నియాను చనిపోయిన వ్యక్తి నుండి పొందిన ఆరోగ్యవంతమైన కార్నియాతో మార్చడం ద్వారా మాత్రమే ఆ వ్యక్తి యొక్క దృష్టిని తిరిగి తీసుకురాగలము కార్నియాలు వాణిజ్యపరంగా లభించవు ఒక చనిపోయిన వ్యక్తి చేసిన నేత్రదానం ద్వారా మాత్రమే కార్నియా అంధత్వం ఉన్న వ్యక్తికి చూపును తిరిగి తీసుకురాగలము.కార్నియా సేకరణకార్నియాలను వ్యక్తి మరణించిన తర్వాత 6-8 లోపు తొలగించాలి. మొత్తం విధానము పరిశుభ్రమైన స్థితిలో సుమారు 20 నిమిషాల పాటు కొనసాగుతుంది.చనిపోయిన తర్వాత ఏ వయసు వారైనా కార్నియాను డొనేట్ చేయవచ్చును. హెచ్ఐవి, హెపటైటిస్ తదితర వ్యాధులతో బాధపడుతున్నవారు నేత్రదానానికి అనర్హులు.ఎవరైనా నేత్రదానం చేయాలంటే మీ దగ్గరలోని నేత్రాది కారిని ( o917386940480 ) ను సంప్రదించండి లేక 8522017659(రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్) కు చేయండి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట దాస్, నేత్రాధికారులు వెంకటస్వామి,కొట్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, డి వి ఎల్ ఎం కుమార్, జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను వెంటనే పూర్తి చేయాలి , జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా (లోకల్ గైడ్).నాగర్ కర్నూల్ మండలంలోని దేశి ఇటిక్యాల గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను డిఇఓ స్వయంగా పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై 7వ తరగతి తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి నిధులతో కోటి రూపాయలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు.తరగతిగది నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని డిఈవో ఇంజనీరింగ్ అధికారులను సూచించారు

## ఏటీసీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు.

**- పది,ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవచ్చు.**

**- కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి.**



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో విద్యార్థులు, యువకులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న ఏటీసీ సెంటర్ ను...ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో తాండూరు పట్టణంలో కూడా నిర్మించడం ఎంతో శుభపరిణామం అని అన్నారు. గత ఎన్నికల సమయంలో తాండూర్ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు కచ్చితంగా ఉద్యోగాలు కల్పిస్తామని ఏదైతే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట ఇచ్చారో, దానికి అనుగుణంగా ఏటిసి ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించి కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువకుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐటిఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా కోర్సులను తీసుకురావడం హర్షనియమని సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రెండు సంవత్సరాల కోర్స్ పూర్తయిన వెంటనే వంద శాతం ఉద్యోగం వస్తుందని ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి నేడే (గురువారం) చివరి తేదీ, కావున అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దేముల్ మండలం విద్యార్థులకు, ఇంటర్ పూర్తయిన యువకులకు ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి సూచించారు.అడ్వాన్సులు టెక్నాలజీ కోర్సుల వివరాలు.ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ ఎనలాసిస్ డిజైనర్, సిఎంసి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులకు సంబంధించి.... ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ దరఖాస్తు కోసం కావలసిన పత్రాలు.ఎస్ఎస్సి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టిసి, ఒక పాస్పోర్టు సైడ్ ఫోటో.ఇందుకు కావాల్సిన విద్యా హర్హతలు 10వ తరగతి పాస్ అయి ఉండాలి.

## భారీ వర్షాలు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- పురాతనమైన ఇండ్లలో ప్రజలు ఎవరు ఉండరాదు.

- ఇబ్బంది ఉన్న వారు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలి.

- పెద్దేముల్ మండల తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్.



లోకల్ గైడ్/తాండూర్: గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. అవసరమైతే తప్ప, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎవరు కూడా బయటకు రావద్దని తెలిపారు. ముఖ్యంగా, శిథిలావస్థలో,పురాతనమైన ఇండ్లలో నివాసం ఉండొద్దని సూచించారు. ఒకవేళ పురాతనమైన, శిథిలావస్థ ఇంటిలో ఉంటున్న కుటుంబాలు ఎవరైనా ఉంటే, స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులకు, ఇతర అధికారులకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అంతేతప్ప, రిస్క్ సాహసాలు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని మండల ప్రజలకు తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ పలు సూచనలు చేశారు.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలి.

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ జర్నలిస్ట్.



లోకల్ గైడ్/ తాండూర్: వినాయకుడి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, ఉండాలని పెద్దేముల్ మండల సీనియర్ పాత్రికేయులు నర్సింలు కుటుంబ సమేతంగా బుధవారం పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో మండల ప్రజల పైన గణనాథుని ఆశీస్సులు సమృద్ధిగా ఉండాలని, ప్రజలు కోరిన కోరికలన్నీ తీరేలా గణనాథుని కృప ప్రజల పైన కురిపించాలని ప్రత్యేకంగా ప్రార్థించారు

## ప్రజలను గజ గజ వానికిస్తున్న వీధి కుక్కలు

**- విచ్చలవిడిగా చలమనవుతున్న వీధి కుక్కలు**

**- పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం.**

**- గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు.**

**- పిల్లలు, వృద్దులు, పశువుల, పైన దాడులు.**

**- భయాందోళనలో మర్పల్లివాసులు వివిధ మండల గ్రామస్తులు**

**మర్పల్లి మండలం ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి రహీం**



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్:మర్పల్లి మండల పరిధిలోని మండల ఆఫీస్ వాటి నివాసం వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మర్పల్లి మండలం ఘనపూర్ బి ఆర్ ఎస్ పార్టీ మహమ్మద్ రహీం అన్నారు.





పగలు, రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలో కాకుండా వివిధ గ్రామలలో వందల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో మేకలు, గొర్రెలు, కోళ్లను చంపి తింటున్నాయి. అంతేకాకుండా చాలామంది పిల్లలు, వృద్దులు కుక్కకాటుకు గురవుతున్నారు..ఈ క్రమంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు ఏవి అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా.... మర్పల్లి బస్టాండ్ ముందు రోడ్ల పైన వీధుల్లో,ఇండ్ల ముందు, పాఠశాలలు అంగన్వాడీ భవనాల ముందు గుంపులుగా తిరుగుతు భయాందోళనకు గురిచేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.అంతేకాకుండా గ్రామంలో సంచరించే కొన్ని కుక్కలకు వింత రోగం సోకినట్లు గ్రామస్తులు తెలిపారు.గతంలో పిల్లలు,వృద్ధులు,పాదచారులపైన కూడా దాడి చేసి గాయపరిచాయని అన్నారు. మనుషుల పైననే కాకుండా పశువులు,కోళ్లు, మూగజీవులను సైతం గాయపర్చాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.ఇందుకు సంబంధించి....స్థానికులు పలుమార్లు సంబంధిత, అధికారులకు, సమాచారం ఇచ్చినా,సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'బషీర్ బాగ్ డే'



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వబోమని, వారి పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. పేద, మధ్యతరగని వర్గాలు, రైతులకు భారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంవరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేపట్టిన చేలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా 'బషీర్ బాగ్'లో అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలను స్మరిస్తూ వారి చిత్రపతం వద్ద గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో వాళులర్పిచారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటం చరిత్రాత్మకమని, కమ్యూనిస్టు కార్యకర్తవు పోరాట స్ఫూర్తిని మరింత పెంచిందన్నారు. పేదలకోసం ప్రాణాలనుసైతం ఫణంగా పెట్టేది కమ్యూనిస్టులేనని బషీర్ బాగ్ పోరాటం చాటిచెప్పిందన్నారు. విద్యుత్ అమరవీరుల త్యాగం, నాటి పోరాటంతోనే ఉచిత విద్యుత్ పథకానికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై తిరగబడాలని, ప్రజలను చైన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మహిళాసమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ కె షాహీన్, పట్టణ నాయకులు గుత్తుల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులూ జోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ కుటుంబ ప్రయోజనా పథక

## డేటా సేకరణ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి.

ఆర్డీవోలు, తాసిల్దారులు ఎంపీడీవో లను

టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన ఆదేశించిన జిల్లా కలెక్టర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. .( లోకల్ గైడ్). జాతీయ కుటుంబ ప్రయోజన పథకం డేటా సేకరణ, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె ఈ విషయంపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 2017, ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 33600 మరణాలు సంభవించగా, ఆయా మండలాల నుండి జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 3121 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుల సంఖ్య పెరగాల్సి ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ కుటుంబ ప్రయోజనం పథకానికై సేకరిస్తున్న



డేటాలో భాగంగా కొన్ని మండలాలు బాగా చేయడం జరిగిందని, మరికొన్ని మండలాలలో పురోగతి తక్కువగా ఉందని, అలాంటి మండలాలు తక్షణమే వేగవంతం చేయాలని ఆదేశించారు. దేవరకొండ, నల్గొండ, మిర్యాలగూడ డివిజన్లో ఆయా మండలాల నుండి తక్కువ ధరఖాస్తులు వచ్చాయని, చండూరు డివిజన్లో దరఖాస్తుల ప్రక్రియ, డేటా సేకరణ బాగుండడం పట్ల ఆమె ఆ విజన్ లోని మండలాల అధికారులను అభినందించారు. శనివారం నాటికి దరఖాస్తులను తహసిల్దార్ లు ఆర్డీవోలకు పంపించాలని ఆమె ఆదేశించారు. ఎంపీడీవోల ద్వారా వచ్చిన దరఖాస్తులు,వారు స్వీకరించిన దరఖాస్తులను తహసిల్దారులు ఏకకాలంలో పరిశీలన పూర్తి చేసి ఆర్డీవోకు సమర్పించాలన్నారు. గ్రామాలలో చనిపోయిన వారి వివరాల సేకరణకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులతో తక్షణమే ఎంపీడీవోలు టెలికాన్ఫరెన్స్ లేదా సమావేశం నిర్వహించి డేటాను సేకరించాలన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని ,వివరాలనుతాను ర్యాండంగా తనిఖీ చేస్థానని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి మాట్లాడారు.

## మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చిన తాండూర్ కోర్టు.

**– మద్యం సేవించి వాహనాల నడిపితే జైలుకే.**

**– మద్యం సేవించి వాహనాలు నడిపిన చిలుక రవికుమార్ కు రెండు రోజుల జైలు శిక్ష.**

**– వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ జి.సంతోష్ కుమార్.**

లోకల్ గైడ్/ తాండూర్:తాండూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది.వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుంచి మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి గురువారం, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి,తాండూరు కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానాతో పాటు ఓ వ్యక్తికి రెండు రోజులపాటు జైలు శిక్ష విధించారు.ఇందుకు సంబంధించి పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఇటీవల తాండూరు టౌన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో సుభాష్ నగర్ కు చెందిన చిలుక రవికుమార్ మితిమీరి మద్యం సేవించి వాహనాలు నడిపారు.దీంతో సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు.గురువారం కేసుకు సంబంధించి వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, తాండూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విచారణ చేపట్టి మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన చిలుక రవికుమార్ కు రెండు రోజులపాటు జైలు శిక్ష విధించడమే కాక, రూ.3500 జరిమానా కూడా విధించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా, అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 42 మందికి రూ.83,500(ఎనభై మూడువేల ఐదు వందల) జరిమానా విధించారు.ఇదిలా ఉంటే, మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన... సంబంధిత వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్ష విధిస్తామని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు.

## తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు దేవుని కృప అవసరం. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్). తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు దేవుని కృప అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.వినాయక చవితి సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని రామాలయంలో ఏర్పాటుచేసిన మొదటి గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా, కలిసిమెలిసి సంతోషంగా ఉండేలా వినాయకుడు అందరిని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రజలు తలపెట్టిన కార్యాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా



కొనసాగేందుకు ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉండేందుకు దేవుని కృప అవసరమని, వినాయకుడు తన కృపను, కరుణా కటాక్షాలను ప్రజలకు అందించి దీవించాలని వేడుకొన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,గణేష్ ఉత్సవ సమితి సెక్రటరీ యాదగిరి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఎస్ఐ క్రాంతి కుమార్ సూచనలు



నార్కట్ పల్లి, ఆగస్టు 28 (లోకల్ గైడ్) వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై, డి క్రాంతి కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు పరిమిత వేగంతో నడపాలని, గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు వహించాలని, పొలాల్లో ఉన్నప్పుడు రైతులు సెల్ ఫోన్ లో మాట్లాడవా కూడదని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారితీస్తుందన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గాడ్ జిల్లా ప్రతినిధి):గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న



నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,భద్రాచలం సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జీవన్ కుమార్ తొట్టెల వేడుకలు

-ఆశీర్వదించిన బేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఏంఈజి 1463 లో సంగమ్మ, సంగయ్య మనమడు జీవన్ కుమార్ తొట్టెల వేడుకలు ఘనంగా గురువారం సాంప్రదాయ బద్ధంగా జరిగింది. చిన్నారి జీవన్ కుమార్ తల్లి దండ్రులు మల్లేష్, శ్రీ లత దంపతులు ఆతిథ్యమిచ్చిన ఈ వేడుకలో ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది. వేద మంత్రాల నడుమ చిన్నారిని తొలిసారి గా తొట్టెలో ఊపుతూ, బంధుమిత్రులు పసివాడిని ఆశీర్వదించారు. సంప్రదాయంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పెద్దలు పాల్గొని, చిన్నారి ఆయురా రోగ్యాలు, భవిష్యత్తు విజయాలు కలగాలని దేవుని ప్రార్థించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బేరి రామచందర్ యాదవ్, సాయన్న, బి.కృష్ణ విచ్చేసి కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి జీవన్ కుమార్ జననం కుటుంబానికి ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లలితా రాణి, విజయలక్ష్మి, రాజు, శ్రీనివాస్, శ్రీరాములు, కుటుంబ సభ్యులు, కాలనీవాసులు,స్నేహితులు, బంధువులు, పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించడంతో వేదిక ఆనందోత్సాహాలతో నిండిపోయింది. చిన్నారి జీవన్ కుమార్ భవిష్యత్తు వెలుగులమయం కావాలని అందరూ ఆకాంక్షించారు.

## పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయి.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

డ్రోన్ తో సహాయక చర్యలు.



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నా, ప్రత్యేక ప్రణాళికతో రెండు బోట్ల సాయంతో బృందాలు అక్కడికి చేరుకొని శంకర్‌ను కాపాడాయని చెప్పారు. అంతకుముందు అధికారులు డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలు, సెల్‌ఫోన్‌ను పంపించి, అతనితో నిరంతరం సంప్రదింపులు



కొనసాగించారని కలెక్టర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయగా, వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భారీ వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## యూరియా దుర్వినియోగం కాకుండా

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ



కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో

-మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకు ని చందానగర్ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వినియోగదారు లకు, భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ అంబటి, మత బండి, నరేష్ నల్లా, శ్రీకాంత్ కోహీర్, కీర్తి బానోత్,బిధర్మ కుమార్ లతో కలిసి పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ కోరారు. అందులో భాగంగానే తమ బ్రాంచ్ ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని పేర్కొన్నారు

## పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

జిల్లా విద్య అధికారి రేణుక దేవి





వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళు కువలు గుర్తించాలన్నారు. సమాజాన్ని మార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి లు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏటీసీల్లోఅత్యధికంగా యువతకు ప్రవేశాలు చేపట్టాలి

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏటీసీలలో కోర్సులు ప్రారంభమవుతున్న క్రమంలో గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఏటీసీలు తెలంగాణ యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ సంస్థలు, ఏటిసి అంటే ఏమిటి? అనే గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. యువత ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తాండూర్, వికారాబాద్, మోమిపేట్ లలో అత్యధిక నైపుణ్యతతో కూడిన శిక్షణలో ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ఉద్యోగం చేయాలన్న ఆసక్తి, ఆర్థికంగా అత్యంత స్థాయికి చేరుకోవాలని కలలు కంటున్న యువతకు ఏటీసీలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అత్యాధునిక మిషనరీలతో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.ఆగస్టు 30 వరకు ఏటీసీలో ప్రవేశాలకు అవకాశముందని ఇలాంటి మంచి సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోడ ప్రతి ఆవిష్కరణలో టి-గెట్ వైస్ చైర్మన్ సరిత, ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి ఎస్.ఏ. సుభాన్, ట్రైనింగ్ ఆఫీసర్ సరోష్ తదితరులు ఉన్నారు

## అంగరంగా వైభవంగా పద్మశాలీల బోనాలు



జనగామ జిల్లా.లోకల్ గైడ్ (ప్రతినిధి):-జనగామ జిల్లా కేంద్రం లో పద్మశాలి కులస్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతిగా వినాయక చవితి పండగ తర్వాత నిర్వహించే పద్మశాలీ కులస్తులు అందరు ఇంటింటికీ బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లులకు మొక్కులు సమర్పించారు. ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగను అందరు ఐక్యమత్యంగా నిర్వహించారు. పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా కార్యదర్శి మదాసు ఎల్లయ్య జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ బూరెల వెంకటేశ్వర్లు,మాదాసు శ్రీకాంత్, లగిశెట్టి ప్రభాకర్ సర్ ,లోక విఠల్ ,పిట్టల రవీందర్,,మదాసు రాజు,అమంచ రమేష్, లోక సునీల్ సాగర్, చింతకింది సత్యనారాయణ గర్దాసు సంతోష్, పిట్టల వెంకటేష్, మండల ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు

# ప్రసవాల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె నార్కెట్ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ పి, ఏఎన్ సి,మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన అనంతరం ప్రసవాలు, గర్భిణీ స్త్రీల సంఖ్య, ఏఎన్ సి పరీక్షలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలను పెంచాలని చెప్పారు. కుక్క కాట్ల వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగారు.ప్రజలు వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని,కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ సహకారంతో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్నందున గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. కాగా నార్కెట్ పల్లి మండలంలో మొత్తం 308 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని పరిశీలిస్తున్నట్లు తహసిల్దార్ ఎంపీడీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, తదితరులు ఉన్నారు.



## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

## పెంటనోళ్ళ నరసింహ మాదిగ కుటుంబాన్ని

# పరామర్శించిన కొత్తూరు మాజీ

### ఎంపీపీ పిన్నింటిమధుసూదన్ రెడ్డి.



లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు.:ఇన్ముల్ నర్వ గ్రామంలోపెంటనోళ్ళ నరసింహ మాదిగ తండ్రికీర్తిశేషులు పెంటనోళ్ల బాలకిష్టయ్య మాదిగ నిన్న అనారోగ్య కారణాల రీత్యా మరణించగా, ఈరోజు వారి స్వగ్రామానికి చేరుకొని బాలకిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.బాలకృష్ణయ్య మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చి పరామర్శించడం జరిగింది.నిబద్ధత కలిగిన ఉద్యమకారుణ్ణి జాతికి అందించిన బాలకృష్ణయ్య మాదిగ చిరస్మరణీయులని, వారు అనారోగ్య కారణాల రీత్యా అకాల మరణం పొందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారు లేని ఎవరు పూర్చలేనిదని అన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్ముల్ నర్వ గ్రామ మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, సిద్ధాపూర్ మాజీ ఎంపీటీసీ , మరియు పెంటనోళ్ళ లక్ష్మయ్య మాజీ వార్డ్ సభ్యులు, ప్రవీణ్, రాజేష్ నాయక్, కిరణ్, రమేష్, యాదగిరి, విజేందర్, ఉదయ్ కుమార్, తరుణ్, తదితారు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

### తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా



( లోకల్ గైడ్ షాద్ నగర్ )గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు మరియు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండే ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వరద బాధితులకు పునరావాసం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం పంపిణీ ఏర్పాటు చేయాలని. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికంగా ఉండే యువత మరియు యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని భారీ వర్షానికి దేవుని చెరువు కట్ట తెగడంతో వరద ప్రవాహానికి ఇంటి గోడ కూలి యువర్ డాక్టర్ వినయ్ కుమార్ మృతి చెందడం జరిగింది. డాక్టర్ వినయ్ కుమార్ మృతి కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది

# రక్త మైసమ్మ విగ్రహం ధ్వంసం!

- విగ్రహ ధ్వంసానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి.

- పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని తింసన్ పల్లి గ్రామంలో రక్త మైసమ్మ విగ్రహం ధ్వంసం అయినా సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామ శివారులో గల రక్త మైసమ్మ విగ్రహం వద్ద ఆషాడ మాసం చివరి ఆదివారం 20వ తేదీనాడు బోనాల పండుగ నిర్వహించాము.అప్పటికే విగ్రహం కొద్దిగా పగులు వచ్చి విరిగిపోవడానికి చేరువలో ఉండేది. అప్పటినుంచి విగ్రహం దగ్గరకు ఎవరు వెళ్లలేదు. అయితే ఈనెల 25వ తేదీన ఉదయం 10 గంటలకు అదే గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి లు... రోడ్డుపై నుంచి వెళ్తూ విగ్రహం సరిగా కనిపిస్తలేదు అని దగ్గరకు వెళ్లి చూశారు. ఈ నేపథ్యంలో, రక్త మైసమ్మ విగ్రహం చాతి భాగం నుంచి పై వరకు విరిగిపోయినట్లు గమనించారు.ఇందుకు సంబంధించి గ్రామస్తులమందరము చర్చించాము.నిన్న ( గురువారం) స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా... వెంటనే పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ ఘటన స్థలానికి చేరుకొని విగ్రహాన్ని అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ క్రమంలో విగ్రహం సహజంగానే విరిగిందా, లేక ఎవరైనా ధ్వంసం చేశారా అని విచారణ చేసి, ఒకవేళ ఎవరైనా ఉద్దేశపూర్వకంగానే విరగొట్టినట్లయితే అట్టి వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు పలువురు ఎస్సై వేణు కుమార్ ను కోరారు. ఈ మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపినట్లు గ్రామస్తులు వెల్లడించారు.



# మాటేగాం కొరడి గణనాథుడి వద్ద అలరించిన గణపతి భజన కళాబృందం



నిర్మల్ : లోకల్ గైడ్ : భైంసా మండలం మాటేగాం గ్రామంలో స్వయంభు వెలిసిన కొర్రడి వినాయకుని ఆలయంలో తోలి రోజు బుధవారం రాత్రి భజనలు భక్తి పారవశ్యంతో గణనాథుని నామస్మరణ మారు మ్రోగింది. గణపతి కళాబృందం వారి భజనలు భక్తులందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు మాట్లాడుతూ శ్రీ కొరడై గణపతి ఆశీస్సులతో ఐదు సంవత్సరాలు నుంచి మేము ఇక్కడ వచ్చిన భక్తులకు అందరికీ భజనలు భక్తి పాటలను వినిపిస్తున్నామని తెలపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈ గణపతి కళాబృందం వారికి సన్మానించి శ్రీ కొరడి గణపతి ప్రతిమలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు చంద్రబాన్ గణపతి గోడపూర్ ,సంగీత బాయి బైంసా.దుర్పత్ బాయి. భైంసా. శోభతాయి హిమాయత్ నగర్, రేణుక బాయి బిదిరెల్లి. దిగంబర్ బైంసా,రాజు శివుని, బాబు కుబీర్. రెడ్డి గర్కే గోడపూర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

## వరదల దృష్ట్యా అధికారులు అందుబాటులో ఉండాలి...

## అధికార యంత్రాంగం నిత్యం అప్రమత్తంగా ఉండాలి...

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అధిక వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరం,మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్ఐ శిరీషతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ,పోలీస్,మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24గంటలు అందుబాటులో ఉంటున్నామని,అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని,వైద్యులు,సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు.అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డిఈ,ఎఈ లను అడిగి తెలుసుకున్నారు.వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు.అత్యవసర చర్యలకై గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తు దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్,దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు.ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఆయన వెంట స్థానిక అధికారులు సిబ్బంది ఉన్నారు.



# కాంగ్రెస్ పాలన అంటే.. సెటిల్మెంట్లు,రియల్ ఎస్టేట్, కమీషన్లు

### రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది

### బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న గులాబీ జెండా వదలట్లేదు

### నాయకులే పోయారు... కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది

### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.... అందరి లెక్కలు తెలుస్తాం

### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం

### ముఖ్య నాయకుల సమావేశంలో వద్దిరాజు రవిచంద్ర, తాతా మధుసూధన రావు




భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):ఎన్నికల్లో అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపు హామీలతో మార్పు కావాలి అంటూ అబద్ధపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరెమో సెటిల్మెంట్లు, ఇంకొకరు రియల్ ఎస్టేట్, మరొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదని, వారి ధ్యాసంతా మాజీ సీఎం కేసీఆర్ పేరును తుడిచివేయాలనే కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేస్తున్నారని కానీ కేసీఆర్ పేరును తుడిచివేయడం వారి జేజేమ్మల తరం కూడా కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఛీ... కొడుతున్న ఇంకా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, ఇంకా వారు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఇబ్బందులు పెట్టాలని, జైలులో వేయాలని జపం చేస్తున్నారే తప్ప పాలనపై పట్టు సాధించలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులే పాలనపై పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు కష్టాలు పడుతుంటూ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టాలు వినలేని దౌర్భాగ్యస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు.



#### స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు మనవే...

స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారని వారు తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10, 11న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గం వారీగా సమావేశాలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రమంతటా మెజారిటీ స్థానాలను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెజారిటీ జెడ్పీటీసీలను గెలిచి జిల్లా పరిషత్ లను గెలవబోతున్నామని వారి సర్వేలో వెల్లడైందని వారు చెప్పారు. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్త కూడా వారి వెంట వెళ్ళకపోవడం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ పైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియదని, కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారని వారందరూ మరీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు ఎందుకు రావడం లేదని, ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నామని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారని మన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేసి, అరెస్టులు చేస్తున్నారని, రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని అయినా కూడా ఏ ఒక్కరూ బెదరకుండా గులాబీ జెండాను వీడకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వారందరినీ కండ్లలో పెట్టి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ నాయకులే వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని, గత పదేళ్ళలో ఏనాడు కూడా బీఆర్ఎస్ నాయకులు అలా ప్రవర్తించలేదని, వచ్చేది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారందరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి తగినరీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

#### మరణించిన నాయకులకు సంతాపం

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



అంతర్గాం, ఆగస్టు-28:- (లోకల్ గైడ్)శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంఘం ఎన్నికల్లో సత్యపాల్ రావు గెలుపు ఖాయం...

### 40ఓట్ల మెజారిటీతో గెలుపు దిశగా అడుగులు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు మద్దతిస్తున్న సత్యపాల్ రావు గెలుపు ఖాయమైనట్లు కార్మికవర్గాలు ముందుగానే వేడుకలు జరుపుకుంటున్నాయి.గెలుపు దిశగా ఎత్తుకు పై ఎత్తులు వేస్తు మంచిర్యాల ఎమ్మెల్యే కనుసన్నల్లో స్థానిక నాయకులు చాప కింద నీరులా ఓట్లు వేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం.కార్మిక సంఘం ఎన్నికల్లో సుమారు 250మంది ఓటర్లు ఉండగా వారిలో 220మంది వరకు సత్యపాల్ రావ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.తండ్రి కొక్కిరాల రఘుపతి రావు గతంలో సిమెంట్ కంపెనీ పర్మనెంట్ కార్మికులకు,కాంట్రాక్టు కార్మికులకు,లోడింగ్ కార్మికులకు చేసిన సేవలను కార్మిక లోకం వర్గాలు,దేవాపూర్ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.ఖచ్చితంగా ఆయన కుమారుడు సత్యపాల్ రావు ద్వారానే



న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత కాలంలో ఆదాని కంపెనీ మెడలు వంచి పని చేయించే సత్తా ఒక్క ప్రేం సాగర్ రావుకే ఉందని కార్మిక లోకం చర్చించుకుంటుంది.రన్నింగ్ యూనియన్ ఏమి చేయలేదని కార్మికులు ఆలోచన పడినట్లు సమాచారం.వారి హయాంలో అవినీతి తప్ప కార్మికులకు ఒరగబెట్టింది ఏమిలేదని,పనికి ఇంత రేట కట్టి వసూల్లు చేసిన చరిత్ర అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొక్కిరాల రఘుపతి రావుతో పనిచేసిన ఆదివాసీ నాయకులు అందరు ఒక్కతాటిపైకి రావడంతో ఆయన గెలుపు ఖాయమని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మంత్రి,ఎమ్మెల్యేలు కష్టపడి పనిచేసినా ఫలితం దక్కే అవకాశం లేదని,ముఖ్యంగా వారిని కార్మిక లోకం నమ్మడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.విద్యావంతులు కార్మిక చట్టాలను చదివిన వ్యక్తి తమకు నాయకత్వం వహిస్తే తమ కష్టాలు తీరుతాయని కార్మికులు ఆలోచించి ఆయనకే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులకు ఏమైనా ముఖ్యమైన పనులు ఉంటే గతంలో దేవపూర్ లో అధికారులు అందుబాటులో ఉండేవారని ఇప్పుడు హైదరాబాద్ లేదంటే అహ్మదాబాద్ లలో ఉంటుండడంతో కార్మికుల పనులు కష్టాలు తీర్చడానికి అన్ని రకాలుగా అనుభవం ఉన్న సత్యపాల్ రావు ఒక్కడే దీటైన వ్యక్తిగా కార్మిక లోకం గట్టిగా నమ్ముతు శుక్రవారం జరగబోయే ఎన్నికలలో ఆయన గెలిపే ఖాయమని ఆయన అనుచర వర్గం,కార్మికులు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ఖమ్మం జిల్లా మధిర : లోకల్ గైడ్ :జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సూచించారు. జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎవరు కూడా చేపల వేటకు వెళ్లవద్దని అన్నారు. వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ కంట్రోల్ సెల్ నెంబర్ 8374856402, 9866776641, 9848896795 కు సమాచారం ఆందించాలన్నారు. ఇప్పటికే శివాలయం ఉన్న మున్నేరు వాగు వద్ద మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాగుల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించారు. అదేవిధంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వాగు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వినాయక చవితి పండుగ పురస్కరించుకొని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్వయంగా లంబోధరున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర,నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలు,పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు.ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో ప్రజల విఘ్నాలు తొలగాలని విఘ్నేశ్వరుని ప్రార్థించారు.విఘ్నాలు తొలగించే గణనాధుని ప్రజలంతా తమ ఇండ్లలో భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని,తగిన జాగ్రత్తలు పాటిస్తు తమ ఇండ్లలో గణేష్ నవరాత్రులు జరుపుకుని లంబోదరుని ఆశీర్వాదం పొందాలని ఆకాంక్షించారు.అనంతరం పట్టణంలోని బాబు క్యాంపు బస్తీలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. కమ్యూనిటీ హాలు చుట్టూ ప్రహరీ గోడ అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండే పలు నిర్మాణాలను చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నిర్మాణం చేపట్టే విధంగా నిధులు సమీకరించేందుకు కృషి చేస్తానని స్థానిక దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మత్తమారి సూరిబాబు,ముచ్చర్ల మల్లయ్య,చిలుముల శంకర్ రత్నం ప్రదీప్,బండి రాము,దావ రమేష్,నిజాం,బండి లక్ష్మణ్,చిప్ప మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# గురు నానక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు

### భారీ సంఖ్యలో పాల్గొన్న బురుగడ్డ తండా ప్రజలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా జీపీ పరిధిలోని బూరుగడ్డ తండాలో గురునాన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాధునికి అర్చకులు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ప్రథమ పూజ తండా పెద్దలు అందరూ కలిసి నిర్వహించడం విశేషం. పూజ కార్యక్రమంలో మహిళలు తాండ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులందరికీ గురునానక్ యూత్ అధ్యక్షులు చాట్ పాట రవిందర్ మరియు కమిటీ సభ్యులు గురునానక్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకి రాయగూడానికి చెందిన 60 కుటుంబాలు చేరిక

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి : లోకల్ గైడ్ :నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి గురువారం చేరారు. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ 500లకు వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం రైతులను మోసం చేసినది బీఆర్ఎస్ పార్టీనే

### -కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు వడ్డే కృష్ణ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వడ్డే కృష్ణ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ..జిన్నారం సర్వే నంబర్ 1, జంగంపేట సర్వే నంబర్ 376లో రైతుల భూములను బలవంతంగా ఆక్రమించినది బీఆర్ఎస్ పార్టీనని ఆరోపించారు. 600 గజాల భూమిని ఇస్తామని నమ్మబలికి, ప్రొసీడింగ్ పత్రాలు ఇచ్చి చివరికి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతులను మోసం చేసే పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎప్పటికీ రైతుల వెన్నుముకగా నిలిచి, గతంలో పేదలకు భూములు ఇచ్చిన పార్టీ అని పేర్కొన్నారు. ఈ సమస్యను నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, అందూర్ సత్య నారాయణ, కొరాబోయిన నరేష్, నరేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బండకింది పరుశురాములు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): ఏసీబీ వలలో మరో అవినీతి చేప చిక్కింది. వివరాలిలా ఉన్నాయి.సిద్ధిపేట జిల్లా మద్దూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయంలోని, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఇంజనీరింగ్ సలహాదారుడుగా - బండకింది పరుశురాములు పని చేస్తున్నాడు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దస్తావేజులను ధృవీకరించడానికి, వాటి కొలతల తనిఖీ ప్రక్రియను పూర్తి చేసి వాటిని బిల్లుల మంజూరీ కోసం ఉన్నత అధికారులకు పంపడానికి" అధికారికంగా సహాయం చేసేందుకు" ఫిర్యాదుదారుని నుండి రూ.11,500/- లంచం అడిగాడు. ఫిర్యాదు దారుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ఆయన పట్టుబడ్డాడు..

## తక్షణమే రోడ్లు సమస్య పరిష్కరించి కలవట్లు పై బిర్జీలనుఏర్పాటు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). సిపిఎం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్ర అంతాయగూడెంలో గురువారం ప్రారంభమై మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతుంది. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల కురుస్తున్న వర్షాలతో అనేక ఊర్ల మధ్యలో కల్వట్లలో బిర్జులు లేకపోవడంతో వరద తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చందనపల్లి నుండి పజ్జూరు మీదగా ఇండ్లూరు వరకు రోడ్డు పూర్తి కాకపోవడంతో పాత రోడ్డు తోవ్వి ,మట్టి రోడ్డు వేయడం వల్ల వర్షానికి మట్టి



బురదగా మారి, బాటచారులు, వాహనదారులు, ప్రమాదాలకు గురవుతున్నారు . అనేక ప్రాంతాలలో అధ్యయన బృందం పరిశీలనకు వచ్చిన సమస్యల్లో ప్రధానంగా చెరువులు కుంటల మధ్య బ్రిడ్జిలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా గ్రామాల మధ్య రోడ్ల సదుపాయం సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు గ్రామాలలో ఇందిరమ్మ ఇంట్లో నిర్మాణం జరుగుతున్న అవి పాక్షికంగా జరుగుతున్నాయి. తప్ప ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో జరుగుత లేవు. ఇంకా గ్రామాలలో చాలామంది పూడి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నేటికీ రైతులకు రుణమాఫీ కాకపోవడం చాలా దురదృష్టకరం గత 20 సంవత్సరాల నుండి కోటప్ప ముత్తడి పూర్తి కాకపోవడం దురదృష్టకరమని ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇవ్వడానికి తప్ప అమలు చేయడానికి నోచుకోని కోటప్ప ముత్తడిని తక్షణమే పూర్తి చేయాలని ప్రజా సమస్యల అధ్యయన బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యల అధ్యయనయాత్ర బృంద సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మన్నెం బిక్షం గండమల్ల రాములు ఆకిటి లింగయ్య, దొంగరి వెంకన్న, భీమగాని గణేష్, జంజరాల ఉమా, పోకల శశిధర్, జంజరాల సైదులు, చారి, పార్టీ నాయకులు సైదులు, బ్రహ్మాచారి ,యాదగిరి రెడ్డి, జంజరాల నాగరాజు, కొల్లు వెంకన్న, కన్నెబోయిన శంకర్, దొంగరి నవీను, లింగయ్య, సైదులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## యన్మన్ గండ్ల విద్యార్థి రాష్టస్థాయి పోటీల ఎన్నిక



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 28 (లోకల్ గైడ్): (జడ్చర్ల) నవాబుపేట్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-16విభాగంలో మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి చదువుతున్న శివ అనే విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ గురువారం తెలిపారు.ఈ నెల 30,31వ తేదీలలో పాలమూరు యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో శివ పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా విద్యార్థి శివను పాఠశాల పిడి మేరీ పుష్ప,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గద్వాల్ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్అవుట్ నుంచి బేస్మెంట్ వరకు ప్రతి దశను వేగవంతంగా, నాణ్యంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అవసరమైన ఇసుక, మట్టి వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు కనిష్ట ధరలకు అందజేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మట్టిని లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులకు ఆదేశించారు. లబ్దిదారుల వివరాలను త్వరితగతిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ నందు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గద్వాల్ మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, వార్డ్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో అన్నదానం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో మొదటి రోజున అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో 2వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతు అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని,సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు.గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది.దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయింది,జనాభా సంఖ్యకు అనుగుణంగా సుమారు 2వేల మందికి అన్నదానం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా అంజనీపుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా సంస్థ నిర్వాహకులు వసతులు కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్,కాసర్ల సదానందం,డైరెక్టర్,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ప్లస్ క్లబ్ సభ్యులను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్,



మహబూబ్ నగర్ జిల్లా 28 (లోకల్ గైడ్):జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు కృష్ణ , ప్రధాన కార్యదర్శి సుల్తాన్ ఉపాధ్యక్షులు శేకర్, జాయింట్ సెక్రటరి మల్లేష్ ,కోశాధికారి ప్రభాకర్ ,లను శాలువాలతో, పూల మాలలతో, సన్మానించి కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి టెలీకాన్ఫెరెన్స్ లో జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా అధికారులు, బాన్సువాడ సబ్ కలెక్టర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు ఇంజినీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో అధిక వర్షాలు వరద పరిస్థితిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జిల్లాలో భారీ వరదల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ , ఆస్తి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టుల చెరువులు పూర్తిగా నిండి నీటిని కిందికి వదిలినప్పుడు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రిలీఫ్ క్యాంపులకు పంపించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి చేరిన వరద నీరును త్వరగా బయటకు పంపించే ఏర్పాటు చేయాలని, బాధితులను రిలీఫ్ క్యాంపులకు తరలించాలని అన్నారు. తడిచిన ఇండ్లు ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున వర్షాలు తగ్గు ముఖం పట్టిన కూడా ఆయా ఇళ్లలో ప్రజలు నివాసం ఉండకుండా చూడాలన్నారు. వరదల కారణంగా విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, పాటుపడ్డ భవనాల వద్దకు ప్రజలు వెళ్లకుండా చూడాలని, వ్యవసాయ, విద్యుత్, ఆర్%ఆ%బి, పంచాయతీ రాజ్, గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కు లీకేజీ లేకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రమాదకరమైన బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద నుండి ప్రజలు ప్రయాణాలు కొనసాగించకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ జిల్లాలో వాగుల విపరీతంగా ప్రవహిస్తున్నాయని నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టులనుండి నీరు వదిలే ముందు పరివాహక గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంత్ మాట్లాడుతూ రిలీఫ్ కేంద్రాలకు వరద బాధితులను తరలించి వారికి ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా ఆహారం వండి వేడిగా వడ్డించాలని అన్నారు. నిజంసాగర్ కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి నీటిని వదలాలని అన్నారు. బుధవారం రోజున వరద అకస్మికంగా వచ్చింది కానీ గురువారం మాత్రం రెడ్ ,యెల్లో అలర్ట్ జారీ చేసిన తర్వాత వర్షం కురుస్తుంది . కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. పైనుండి వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ కాజ్వేల్, బ్రిడ్జిల వద్ద 100 నుండి 200 మీటర్ల దూరంలోనే ట్రాఫిక్ ని ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని తెలిపారు. వర్షం వల్ల భూమి చిత్తడిగా మారి ఇబ్బందిని కలుగజేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను వకట్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ నిజాంసాగర్ నుండి అధిక మొత్తంలో నీటిని వదులుతున్నందున పరివహ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు ఆర్డీవోలు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తూ రిలీఫ్ కేంద్రాలను నిర్వహించాలని, ప్రమాదకరమైన లో లెవెల్ కాజ్వే లు, కల్వర్టుల వద్ద ప్రజలు ప్రయాణం చేయకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, శుద్ధమైన త్రాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరాయేలా చూడాలని, వరద నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు

# వినాయక ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



జిల్లా ప్రతినిధి, హుస్నాబాద్,( లోకల్ గైడ్): గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ విషయంలో ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక ఉత్సవాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమం , అభివృద్ధి మరింత ముందుకు సాగాలని మంత్రి ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు..

# ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్). ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు నిర్వహించిన "జాతీయ క్రీడా దినోత్సవ రన్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని, అంతేకాక క్రీడలతో ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, చురుకుగా పనిచేసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. అలాంటి క్రీడల పట్ల జిల్లాలోని విద్యార్థులందరూ ఆసక్తి కనపరచాలని, క్రీడల్లో మంచి ప్రతిభను చూపించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు క్రీడాజ్యోతిని వెలిగించారు



# జడ్.పి.ఉన్నత పాఠశాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా పంపిణీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్??

## ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం. ఎవరు ఆందోళన చెందవద్దు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ



మిడ్జిల్ ఆగస్టు 28 (లోకల్ గైడ్ ): జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా సరఫరాను కలెక్టర్ విజయేందిర బోయ తనిఖీ చేశారు.యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరికీ యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ అపోహలు నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో యూరియా ర్యాక్ ల స్టాక్ సరఫరా ననుసరించి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని



అన్నారు.మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్.పి. ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు.పాఠశాల ప్రహరీ లోపల ఆవరణలో చెత్త చెదారం చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల ఆవరణ లో చెత్త ను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ ఆదేశించారు.మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.డైనింగ్ రూం పరిశీలించారు.డైనింగ్ రూం లో ఫర్నిచర్ ఉండటం చూసి వెంటనే తొలగించి డైనింగ్ రూం ను ఉపయోగించుకోవాలని ఆదేశించారు.పాఠశాల లో అదనపు టాయిలెట్ లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపించాలని పరిశీలించి తగు చర్య తీసుకుంటామని తెలిపారు.మిడ్జిల్ మండలం వాడియాల స్టేజి సమీపంలో టీ.ఆర్.ఆర్.పంక్షన్ హాల్ లో మండల విద్యా వనరుల కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాస సామాగ్రి మేళా ను కలెక్టర్ సందర్శించారు.మేళాలో మండలం లోని 28 పాఠశాలలు పాల్గొని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించి టీ.ఎల్. ఎం బోధనాభ్యాస సామాగ్రి ప్రదర్శన ను తిలకించి అభినందించారు.ప్రతి పాఠశాలలో టీ.ఎల్. ఎం ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యే రీతి లో బోధన గావించాలని సూచించారు.కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ గీతాంజలి,తహశీల్దార్ పులి రాజు, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

# భారీ వర్షాలకు విరిగిపడిన కొండ చరియలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కైరిగూడ ఓపెన్ కాస్ట్ కు వెళ్లే రహదారిలో కొండ చరియలు విరిగిపడి ప్రమాదకర పరిస్థితిలో నెలకొన్నాయి. బెల్లంపల్లి సింగరేణి ఏరియా కైరిగూడ ఓపెన్ కాస్ట్ వెళ్లే దారిలో కొండ చరియలు విరిగిపడి,దారికి అడ్డంగా పడ్డాయి.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతు సింగరేణి ఉద్యోగులు ఎవరు కూడా ద్విచక్ర వాహనాల ద్వారా విధులకు హాజరు కావద్దని సంబంధిత అధికారులు తెలిపారు.సంస్థ ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా విధులకు హాజరు కావాలని సింగరేణి కార్మికులకు సూచించారు.ద్విచక్ర వాహనాల వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.కార్మికులంతా వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటు విధులకు హాజరుకావాలని సూచించారు.

# మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలల సందర్శనలు పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలల సందర్శనలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఎంఈఓ లు పాఠశాలలను సందర్శించడం తోపాటు,విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల తనిఖీ తోపాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాలలకు మంజూరైన పనుల పురోగతి, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యాబోధన చాలా బాగుందని, జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మంచి విద్యానందించేందుకు కృషి చేయాలని,వెనకబడిన పాఠశాలల్లో పురోగతి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తాను పాఠశాలల సందర్శన సందర్భంగా ఆయా అంశాలలో విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించడం జరుగుతున్నదని ,అదేవిధంగా ఎంఈఓలు సైతం పాఠశాలలను సందర్శించి వారి సబ్జెక్ట్ నాలెడ్జిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఎంఈఓ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# కమాన్పూర్ మార్కెట్ యార్డుకు స్థల సేకరణ చేయండి

## పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు గారు



పెద్దపెల్లి ఆగస్టు .28:-.మార్కెట్ యార్డ్ కొరకు మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్. కమాన్ పూర్ ఆగస్టు 2 కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొరకు భూమి కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కలిశారు. హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధి జల్లిపల్లి లో 41 సర్వే నెంబరు నందు ఉన్నటువంటి ఐదు ఎకరాల 30 గుంటల స్థలంలో 20 గుంటలు స్మశాన వాటికపోగా ఐదు ఎకరాల స్థలాన్ని జూలపల్లి గ్రామానికి చెందిన పది కొనుగోలు కేంద్రాన్ని వాడుకోవడం జరుగుతుంది. ప్రస్తుత భూమిని 20 సంవత్సరాల నుండి సింగరేణి ఖాళీగా ఉండడం వలన అట్టి భూమి గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉంటోంది. దీంతో ఆ యొక్క భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించవలసిందిగా ఏఎంసీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఆ భూమిని పరిశీలించవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు జబ్బార్ ఖాన్ బొజ్జ సతీష్, కామెర నరేష్, తదితరులు ఉన్నారు

# పరిస్థితిని సమీక్షించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు మరియు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్ మరియు తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించి సమీక్షించారు .ఇట్టి పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని , ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలని అన్నారు .ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు . కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా



ఉండాలి అని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అతకుతలమైన

కామారెడ్డి జిల్లా(లోకల్ గైడ్): పరిస్థితిన్ పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఏరియల్ ద్వారా పరిశీలించారు . కామారెడ్డి లో దిగి జిల్లా స్థాయి సమీక్షా నిర్వహించాల్సి ఉండే . కానీ గురువారం సాయంత్రం వాతావరణం అనుకూలించకపోవడంతో కామారెడ్డి లో హెలికాప్టర్ ల్యాండ్ కాలేక పోయిందని అధికారులు తెలిపారు . దీంతో మెదక్ జిల్లా కేంద్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరదల పరిస్థితిపై సమీక్ష నిర్వహిస్తున్నారు . అట్టి సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ రఘునందన్ రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు సమాచారం . అంతకు ముందు కామారెడ్డి , ఎల్లారెడ్డి నియోజక వర్గాల్లోని ఎల్లంపల్లి, పోచారం ప్రాజెక్టులను, వరద పరిస్థితులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు హెలికాప్టర్ ద్వారా వరద నీటి ముంపు ప్రాంతాల పరిస్థితిని పాశిలించారు . కామారెడ్డి ఎస్పీ ఆఫీసులో జిల్లా ఇంచార్జి రాష్ట్ర మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు

## నేడు ఆకాంక్ష హాట్ ఎగ్జిబిషన్ సేల్"



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో రానున్న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు "ఆకాంక్ష హాట్ ఎగ్జిబిషన్, సేల్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ - ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా స్వయం సహాయక సంఘాల (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొనున్నారని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్ సేల్ లో స్వయం సహాయక సంఘాల ద్వారా తయారైన వివిధ ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచి, అమ్మకాన్ని నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

## మండల ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో



తుర్కపల్లి ,ఆగస్టు 28( లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో 2025 కు సంబంధించిన ఓటర్ జాబితాను గురువారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామపంచాయతీలో 266 వార్డులకు ఎన్నికల నిర్వహణకై గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను, ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. మొత్తం 266 పోలింగ్ స్టేషన్లో 27977 ఓటర్స్ ఉన్నారని, అందులో పురుషులు 13846 ,మహిళలు 14,131 మంది ఉన్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఓటర్ లిస్టును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు ఓటర్ జాబితా పై,ముసాయిదా పోలింగ్ స్టేషన్ లపై అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయ పర్యవేక్షకులు జే. వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జహంగీర్, తుర్కపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ పరిష శైలజ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తంగిలో ఘనంగా వినాయక నిమజ్జనం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ముత్తంగి ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. గణనాథుడి భక్తి గీతాలతో, ఉత్సాహభరిత వాతావరణం లో విద్యార్థులు,ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. పిల్లలు స్వయంగా మట్టి, క్లేతో వినాయక విగ్రహాలను తయారు చేసి పూజించి నిమజ్జనం చేశారు. ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అనే సందేశాన్ని పిల్లలు తమ సృజనాత్మకత తో చాటి చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ..విద్యార్థులతో పర్యావరణ హితం పట్ల చైతన్యం పెంపొందించడం చాలా అవసరం. మట్టి వినాయకుల ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, వారిలో సృజనాత్మకత కూడా పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని, చివర్ లో అందరికి ప్రసాదం పంపిణీ చేశారు. ఉత్సాహంగా సాగిన ఈ నిమజ్జన కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రమాదకరంగా మారిన హైవే రోడ్డును మరమ్మతు చేయాలి



తుర్కపల్లి, ఆగస్టు 28 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం లో ఇటీవల కురిసిన వర్షానికి సంగ్య తండా, జేతిరామ్ తండా మధ్యలో కెనాల్ వద్ద రోడ్డు చాలా ప్రమాదకరంగా మారింది. నేషనల్ హైవే ఎన్ హెచ్ 161 ఏ ఏ జగదేవ్పూర్ నుండి భువనగిరి కి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు. రోజు వేలాదిగా వాహనాలు నడిచే హైవే రోడ్డు ప్రమాదకరంగా మారిందని, ప్రమాదాలు జరగకముందే రోడ్డును మరమ్మత్తు చేయాలని అధికారులను కోరారు.

## వీరారెడ్డిపల్లి గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



తుర్కపల్లి ,ఆగస్టు 28( లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 25 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికైనా ఇల్లు గాని ,సంక్షేమ పథకాలు గాని అందివ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలలోనే 25 మందికి ఇళ్ల పట్టాలు, 60 మందికి రేషన్ కార్డులు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ ,మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ ,మాజీ ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల కనకరాజు ,ఆకుల రాజు, కొంత కనకయ్య, పైసా నాగార్జున, బరిగే వీరయ్య , పరశు రాం ,ఇందిరమ్మ ఇండ్ల పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఇంచార్జి మంత్రి సీతక్క



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ (సీతక్క) గురువారం పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల ముంపుకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు .అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వము, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని,వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామని అన్నారు . వర్షాలు వరదల మీద సీఎం వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని అన్నారు . బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని,ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టుగా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కనేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం వెల్దండ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 29 (కల్వకుర్తి) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాగర్ కర్నూల్ బయలు దేరుతుండగా వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మట్ట సతీష్, పుట్ట శివ, గంగాపురం శేఖర్,సమీర్, మల్లేష్, జీవన్, పాల్గొనడం జరిగింది.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

మట్టి వినాయకునికి

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 29 (కల్వకుర్తి) హైదరాబాద్ లోని బ్రిలియంట్ విద్యాసంస్థలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలు మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి అని ఆయన అన్నారు

## ఉప్పల ట్రస్ట్ సహాకారంతో రెండు ఇండ్లకు స్లాబ్ నిర్మాణం

### నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 29 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన రెండు నిరుపేద వైశ్య కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పూర్తిస్థాయి ఇండ్లను నిర్మించడంలో భాగంగా స్లాబు చెత్తూ రెండు ఇండ్లుకు వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి నిర్మాణస్తులు కల్వకుర్తి పట్టణానికి చెందిన శివ వసంత - స్వామి గుప్తా మరియు వేముల పార్వతమ్మ వారు ఉప్పల వెంకటేష్ అన్న కి రుణపడి ఉంటామని, వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఆర్మీ మాజీ ఉద్యోగి మృతి



మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు28(లోకల్ గైడ్):(జడ్చర్ల )నవాబుపేట: రోడ్డు ప్రమాదంలో డిఆర్డిఓ ఉద్యోగి మృతి చెందిన సంఘటన కూచూరులో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కూచూర్ గ్రామానికి చెందిన బసిరెడ్డి యాదగిరి(45)బెంగళూర్ డిఆర్డిఓలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు,యాదగిరి కుటుంబం జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు.కాగా వారం రోజుల సెలవుపై వచ్చిన యాదగిరి,సొంత పని విషయంపై స్వగ్రామం కూచూరుకు ఈనెల 27వ,తేదీన వచ్చి తన పని ముగించుకొని తిరిగి జిల్లా కేంద్రానికి రాత్రి 11గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు,మండల పరిధిలోని రుద్రారం సమీపంలో అదే గ్రామానికి చెందిన పిట్టల సత్యనారాయణ తన ద్విచక్ర వాహనంతో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ యాదగిరిని ఢీకొట్టగా యాదగిరి తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు యాదగిరి భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో బురద నీరే గతి?

పట్టించుకునే నాధుడే లేడు!

ఆరోగ్య సమస్యలతో గ్రామం విలవిల! పరిష్కరించాలంటున్న ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామపంచాయతీ గోపన్న గూడెం గ్రామంలో గత కొంతకాలంగా బురద నీటితోనే కాలం వెళ్లదీస్తున్నామని, పంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేక అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని గోపన్నగూడెం గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని గోపన్న గూడెం గ్రామంను రెండు భాగాలుగా విభజించి రెండు బోర్లు, మోటార్లు, రెండు ట్యాంకులను ఏర్పాటు చేశారని, గోపన్నగూడెం దిగువ భాగంలో ఉన్న



ప్రాంతానికి ఒక బోరు ట్యాంకు నల్లా కనెక్షన్లు ఇచ్చారని, బోరు దిగువ భాగంలో ఉండటం వలన, పైన ఉన్న కేసింగ్ పైపు పగిలిపోయి సంవత్సర కాలంగా వర్షం పడిన ప్రతిసారి వరద నీరు చెత్తాచెదారం మొత్తం బోరులోకే వెళుతుందని, దీంతో వాటర్ ట్యాంక్ లోకి బురద నీరే వస్తుందని, ఈ బురద నీరు ఉపయోగించడం వలన గ్రామంలో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ మధ్యకాలంలో మలేరియా టైఫాయిడ్ అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని బురద నీరును అరికట్టి, మంచినీటిని అందించాలని గోపన్నగూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నాపైనే ఫిర్యాదు చేస్తారా? మీకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేస్తా!

ప్రజలపై చిందులు తొక్కుతున్న కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి?

ప్రత్యేక అధికారులు జాడ ఎక్కడ?




భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి పై ప్రజలు చేస్తున్న అనేక అవినీతి ఆరోపణలు మీడియా ముఖంగా బట్టబయలు కావడంతో ప్రజలపై చిందులు తొక్కుతూ మీ సంగతి చూస్తా, మీకు ఇందిరమ్మ ఇల్లు ఎలా వస్తాయో చూస్తానంటూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు సమాచారం. గ్రామపంచాయతీలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలన్నా, సంతకాలు చేయాలన్నా, డబ్బులు లేదా నాటు కోళ్లు లంచంగా తీసుకోవడం అలవాటుపడ్డ కార్యదర్శి వాస్తవాలు పత్రికల్లో వచ్చేసరికి, వాటిని సరి చేసుకొని నిష్పక్షపాతంగా, నీతివంతంగా ప్రజలకు సేవ చేయాల్సింది పోయి, అదే ప్రజలను మీరెందుకు మీడియా వారికి చెప్పారంటూ, మీకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రాకుండా చేస్తానంటూ బెదిరించడమే కాకుండా, మీడియాలో వచ్చిన వార్తలు అబద్ధం అని లెటర్ రాసుకొని, ఆ లెటర్ పై సంతకాలు చేయాలంటూ ప్రజలను బెదిరిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్మికులను పని పేరుతో వేధించటం, గ్రామపంచాయతీ కార్మికురాలుగా 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సోడెం రాజమ్మ అనే కార్మికురాలని పనిలో నుంచి తీసేయడం ఆ వార్తలు మీడియాలో రావడంతో వారిని కూడా అవన్నీ అబద్ధాలు అని సంతకాలు చేయాలని బెదిరిస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారు కనీసం పంచాయితీలలో ఏం జరుగుతుందో కూడా తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, అందుకే గ్రామ కార్యదర్శిలు తమ ఇష్టారాజ్యం వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీల పాలనపై దృష్టి సారించాలని, నిత్యం ఎదురయ్యే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి అవినీతిని అరికట్టి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని చారకొండ కు వినతి పత్రం



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 29 (కల్వకుర్తి) చారగొండ మండలం భారతీయ జనతా పార్టీ చారకొండ మండల శాఖ ఆధ్వర్యంలో చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ అధ్యక్షతన చారకొండ తాహాసిల్దార్ కార్యాలయంలో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి తదితరులు పాల్గొన్నారు. మహా లక్ష్మీ పథకం ద్వారా ప్రతి నెలా ప్రతి మహిళా కు 2500 రూపాయలు.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.రైతు భరోసా ద్వారా ఎకరానికి 15వేల రూపాయలు అని చెప్పి 12,000 కే కుదించి అసంపూర్తిగా అమలు చేస్తున్నారు.రుణమాఫీ 2 లక్షల రూపాయలు అసంపూర్తి, పూర్తిస్థాయిలో అమలు కాలేదు.వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు 12 వేల రూపాయలు. వరి పంటకు 500 రూపాయల బోనస్. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇల్లు లేని వారిని మరిచి కాంగ్రెస్ కార్యకర్తలకే కట్టబెట్టడం. యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని విద్యార్థులను మోసం చేయడం.నిరుద్యోగ భృతి ప్రతి నెల 4000 రూపాయలు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటును విస్మరించింది. చేయూత పథకం ద్వారా ప్రతి నెల వృద్ధాప్య పింఛను 4వేల రూపాయలు ఇస్తామని చెప్పి వృద్ధులను మోసగించడం, ఈ విధంగా 420 దొంగ హామీలు ఇచ్చి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ చారకొండ మండల శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హరిబాబు. సిద్ధాంతి వేణు శర్మ మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్. నారాయణ్ చంద్రారెడ్డి . శ్రీపాల్ రెడ్డి . పగడాల శ్రీరాములు . రవి నాయక్ . పుల్సింగ్ . సందీప్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో ఎస్సీ జరనల్ కి రిజర్వేషన్ కేటాయించాలి



లోకల్ గాడ్ న్యూస్ ఆగస్టు 29 (కల్వకుర్తి) వెల్దండ మండల మేజర్ గ్రామ పంచాయితీకి జరబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ(జనరల్ )కి రిజర్వేషన్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెల్దండ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ ప్రభుత్వాన్ని గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పాటు 50 సంత్సరాలు అయినప్పటి నుండి కేవలం 2001-2006లో ఒక్కటే సారి అది కూడా మహిళకు కేటచడం జరిగింది.సమాజంలో 15% ఉన్న మా వర్గాలకు ఇప్పటి వరకు సర్పంచ్ స్థానం ఎస్సీ (జనరల్) రిజర్వేషన్ రాలేదని వారు గుర్తు చేశారు,మండల కేంద్రంలో సామాజిక వర్గ పరంగా చూసిన దళితుల ఓట్ల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం దురదృష్ట కరమని తెలియజేశారు. మండలంలో చుట్టుపక్కల అన్ని గ్రామాలకు ఎస్సీ రిజర్వేషన్ వచ్చినప్పటికీ వెల్దండ మండల మేజర్ గ్రామా పంచాయతీకి రాకపోవడం గమనార్హం అని అన్నారు. జనాభా ప్రాతిపాదికను దృష్టిలో పెట్టుకొని గతంలో జరిగిన అవకతవకలు మరల జరగకుండా అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరలో జరిగేబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వెల్దండ మేజర్ గ్రామపంచాయతికి సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ (జనరల్ )కి రిజర్వేషన్ కేటాయించాలని ముదిగొండ రమేష్ ఒక్క ప్రకటనలో తెలిపారు.

## మొద్దు నిద్రలోఎంపీడీవో... మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడు లేరు...



జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్), ఆగష్టు 28, నంగునూరు, మండలం తిమ్మాయపల్లి గ్రామంలో చెరువును తలపిస్తున్న కాలనీ వర్షం పడ్డ తర్వాత వారం రోజులైనా ఇంటి ముందు వాటర్ పోవడం లేదు. సిసి రోడ్ డౌన్ కావడం వల్ల వర్షం నీరు నిల్వ ఉండడంతో కాలనీవాసులు నీటిలో నుండి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి దోమలతో కాలనీ మొత్తానికి విష జ్వరాలు విజృంభిస్తున్నా, పట్టించుకుని వారే లేరని కాలనీ వాసులు మోత్కు కనక స్వామి, నాలుగు సంవత్సరాల నుండి ప్రతి వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి సిసి రోడ్డు మొత్తం చెరువును తలపిస్తుందని, గ్రామంలో మోరీలను పూడ్చడం వల్ల,సిసి రోడ్ డౌన్ కావడంవల్ల పరిస్థితి వచ్చింది. నా సొంత ఖర్చులతో రోడ్ సైడ్ వాళ్ళ నిర్మించిన కానీ ప్రయోజనం లేకపోయింది. ఎన్నోసార్లు ఎంపీడీవోకు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న నాధుడు లేడు. సి జనల్ వ్యాధులతో అల్లాడిపోతున్నాము.దయచేసి తక్షణమే జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు .

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతంతో పాటు నదులు, వాగులు, ఇతర జలాశయాల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తి ప్రమాదాలలో చిక్కుకునేందుకు ఆస్కారం ఉన్నందున అవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని హితవు పలికారు. చేపల వేట, ఈత సరదా కోసం చెరువులు, కాల్వలు, కుంటలు, ఇతర జలాశయాల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, తక్షణ పర్యవేక్షణ చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వర్షాల వల్ల జిల్లాలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షించారు. భారీ వర్ష సూచనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచరం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న స్వాతి హత్య పట్ల ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు )

### రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, కార్యదర్శి వై గీత డిమాండ్



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్: వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని కామారెడ్డిగూడలో స్వాతి స్వగ్రామమైనటువంటి తన తల్లిదండ్రులను పిఓడబ్ల్యు బృందం కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర బృందం స్పందిస్తూ హతురాలు స్వాతి హంతకుడు ఆమె భర్త మహేందర్ రెడ్డి ఇండ్లు పక్కపక్కనే ఉండటం మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కింది కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నందుకు అవమానంగా భావించి వారిని ఊర్లో లేకుండా కుట్రపూరితంగా హైదరాబాద్ పంపించి ఆ అమ్మాయిని అనేక హింసలకు గురిచేసి రెండుసార్లు గర్భవతి అయిన అమ్మాయిని అబార్షన్ చేయించి చివరకు పక్క ప్రణాళికతో ఆ అమ్మాయిని చంపి బాడీ పార్ట్స్ దొరకకుండా మాయం చేసిన సంఘటనలో ప్రధానంగా మేము గమనించిన విషయాలు.దీని వెనకాల ఒక మహేందర్ రెడ్డి కాదు ఇతరులు కూడా ఉండే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల హింస కుట్ర కూడా ఈ హత్య వెనకాల ఉంది. స్వాతి కుటుంబ సభ్యులు తల్లిదండ్రి ఎటువంటి రాజకీయ అండదండలు ఆర్థిక బలం లేని వారు కావడం వలన వారు ఏమీ చేయలేరన్న ధీమాతో స్వాతి చెల్లెల్ని తమ్ముడిని కూడా చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇది కులాంతర వివాహానికి ప్రతీకారంగా చేసిన పరువు హత్యగా మేం భావిస్తున్నాము. ఒక ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీని వేసి నిజాలను బయటకు తీసి నిందితులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డబ్ల్యు నాయకులు భారతి, ప్రేమలత, ప్రభావతి, అంజమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## దెందుకూరు గ్రామంలో శ్రీ బాలగణేష్ ను దర్శించుకున్న మధిర రూరల్ విద్యుత్ శాఖాధికారులు

### మధిర రూరల్ ఏడీఈ అనురాధ, ఏఈ మైథిలిలను సన్మానించిన వెంకటేశ్వరరావు



ఖమ్మం జిల్లా,మధిర : లోకల్ గైడ్ :మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో 40వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్రీ బాలగణేష్ అసోసియేషన్ గణనాథుడిని మధిర రూరల్ విద్యుత్ శాఖ అధికారులు ఏడిఇ అనురాధ, ఏఇ మైథిలిలతో పాటు సిబ్బంది గురువారం నాడు దర్శించుకున్నారు. మండపం వద్ద విద్యుత్ పరంగా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నిర్వాహకులకు అధికారులు వివరించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అధికారులకు స్వామి వారి తీర్ధ, ప్రసాదాలను అందించారు. అధికారులను అసోసియేషన్ బాధ్యులు అయితం వెంకటేశ్వరరావు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలగణేష్ అసోసియేషన్ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది సహ పలువురు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### సీ.పీ సాయి చైతన్య తో కలిసి వరద ఉద్ధృతిపై సమీక్ష

### ముంపు ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం



నిజామాబాద్, లోకల్ గైడ్ : రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు వరద పరిస్థితిపై సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## నంగునూరు మండలం కేంద్రంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పర్యటన



జిల్లా ప్రతినిధి , ఆగస్టు 28, (లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో గురువారం బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించినకార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని సూచించారు. బీజేపీ అధికారమే లక్ష్యంగా పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. తాను కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆయన, నంగునూరులో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట రాంరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు గంధం పరమేశ్వర్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, రజనీకర్, సతీశ్ ,రాంరెడ్డి, కిషన్, యాదయ్య, భాస్కర్, పరమేశ్వర్, కృష్ణ ప్రసాద్, అజయ్, అంబదాసు, రామ్ ప్రసాద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

## మసీద్ కు సొంత నిధులతో హై మస్ట్ లైట్స్ ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ యువ నాయకుడు వెంకటేష్ గౌడ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (లోకల్ గైడ్): నారాయణపేట పట్టణంలోని 20 వార్డ్ శాతవాహన కాలనీలో ఉన్న మసీద్ దగ్గర సరైన లైటింగ్ లేకపోవడంతో ముస్లిం సోదరులు ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న యువ నాయకుడు వెంకటేష్ గౌడ్ (వెంకు గౌడ్) ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు తన సొంత నిధులతో హై మస్ట్ లైట్స్ ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి కి, వెంకటేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు దేవన్న చారి, అజెమ్ మడికి, రాఘవేంద్ర ,మజీద్ నిర్వాహకులు కలీల్ తాజ్, ఎండి ఆశం, ఎండి హసీబ్ మడికి,ఇర్ఫాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వికారాబాద్ గవర్నమెంట్ సివిల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఆనంద్ కు మెమో జారీ

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఆనంద్ కు మెమో జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం వికారాబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పని చేస్తున్న 9 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కలెక్టర్ అనుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా బదిలీ చేయడం జరిగిందని, సిబ్బంది అందుబాటులో లేనందున పరిపాలన పనులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆటంకం ఏర్పడినందున మెమో జారీ చేయడం జరిగిందని, అట్టి మెమో కు ఒక్క రోజులో నివేదిక ఇవ్వాలని తెలిపారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### మట్టి గణపతికి పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం దంపతులు, పోలీసు అధికారులు, సిబందితో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు..ఈ సందర్భంగా ఎస్పీ యోగే ష్ గౌతమ్ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవా లను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకో వాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాల ని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు. ముఖ్యంగా నారాయణపేట జిల్లా పరిధి లోని ప్రజలలో ఉన్న సోదర భావం, ఐక్యత ఎంతో సంతో షాన్ని కల్పిస్తుంది అని పోలీ సు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వా హకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలుతీసుకుంటున్నారని తెలిపారు. ఇదేరీతిలో ఈరో జు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు ఎటువంటి ఆటం కాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వ హించుకోవాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజా కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ ఐ. నరసిం హ,టౌన్ ఎస్సై లు వెంకటే శ్వర్లు,నరేష్, పురుషోత్తం,ఆర్ ఎస్సై శివశంకర్, శిరీష, మద్ద య్య, ఎ ఆర్ ఎస్సై లు, ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు

## వరద ముంపు ప్రాంతాలలో బీజేపీ నాయకుల పర్యటన



సిద్దిపేట జిల్లా, ప్రతినిధి, గజ్వేల్,ఆగస్ట్ 28,(లోకల్ గైడ్) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలు జలమయమైనాయి. గురువారం వరద ముంప ప్రాంతాలలో బీజేపీ నాయకుల పర్యటించారు.ప్రధాన రహదారిపైన, అదే విధంగా పలు కాలనీలలో బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఅర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన నాయకులు ప్రతాప్ రెడ్డి, నర్సారెడ్డిల అక్రమాల వల్లే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్, తూప్రాన్ రోడ్లో సబ్ స్టేషన్



ఏరియా వరకు నీట మునిగి పోయాయని తెలిపారు. అధికారులు ఇకనైనా స్పందించి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల చేసిన రోడ్డు ఆక్రమణలను తొలగించి, వరద నీరు సాఫీగా వెళ్ళేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499